manavishwam.com

# మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH


తెలుగు వార్తా దినపత్రిక

MANA VISHWAM TELUGU DAILY

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 102 | సోమవారం 28 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ.5 | PRGI, NO : TGTEL/26/A4450 | ఎడిటర్ : నమిండ్ల ప్రమోద్

## గోదావరి ఉగ్రరూపం.. తొలి ప్రమాద హెచ్చరిక!

ఉదయం 39.20 అడుగులు.. సాయంత్రానికి 43 అడుగులు



వివరాలు 2లో..

# దశాబ్దాల అర్బన్ ల్యాండ్ సీలింగ్ చిక్కులకు.. మోక్షం!



**అర్హత ఉన్న పెండింగ్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు ఆదేశాలు**

**జీవో 455, 456, 747, 92 కింద దరఖాస్తులకు కదలిక**

**22ఏ చిక్కుముడులను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం: మంత్రి పొంగులేటి**

**తాజాగా స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తులకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హత ఉన్న కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం మెమో నం.48062/యు ఎల్ సి /ఏ1/2026-1 జారీ చేసినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరణకు నోచుకోని కాలనీలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గతంలో జారీ చేసిన జీవో నం.455, 456, 747, 92 కింద వచ్చిన పెండింగ్ అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన కేసుల్లో అవసరమైన ప్రక్రియ పూర్తి చేసి క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. 2016లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి గత ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయని పొంగులేటి తెలిపారు. దీంతో భూములపై హక్కులు, క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సెక్షన్ 22ఏతో ముడిపడిన భూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తామని ఈ నెల 16న శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుస నిర్ణయాలు తీసుకుంటున్నామని మిగతా 2లో..




**నాడు ఇంటి వైభవం చూపించి ట్రెండింగ్..**

**నేడు అవే వీడియోలతో ఆస్తులపై ప్రశ్నల వర్షం**

**పాత హోమ్‌టూర్లు తవ్వి తీస్తున్న నెటిజన్లు.. ఎన్నికల అఫిడవిట్లతో పోలిక**

**"రాజకీయాల్లోకి రాకముందు ఎంత?.. ఇప్పుడు ఎంత?" అంటూ సోషల్ మీడియాలో చర్చ**

**ఎర్రవల్లి నుంచి జన్వాడ వరకు భూముల లొల్లితో నేతల ఆస్తులపై మరింత ఫోకస్**

# ఇప్పుడు కొంప ముంచుతున్నాయా?

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** ఒకప్పుడు గొప్పగా చూపించుకున్న ఇళ్లే.. ఇప్పుడు రాజకీయ నేతలకు తలనొప్పిగా మారుతున్నాయా? ప్రజలకు తమ జీవనశైలిని పరిచయం చేసేందుకు స్వయంగా కెమెరాలను ఇంట్లోకి ఆహ్వానించి చేసిన 'హోమ్ టూర్లు' ఇప్పుడు సోషల్ మీడియాలో కొత్త చర్చకు కేంద్రంగా మారుతున్నాయి. భారీ భవనాలు.. ఖరీదైన ఇంటీరియర్లు.. విలాసవంతమైన ఫర్నిచర్.. విశాలమైన ప్రాంగణాలు.. ఒకప్పుడు యూట్యూబ్‌లో వ్యూస్ తెచ్చిన దృశ్యాలనే ఇప్పుడు నెటిజన్లు మళ్లీ బయటకు తీస్తున్నారు. నేతల ఎన్నికల అఫిడవిట్లలోని ఆస్తుల వివరాలతో వాటిని పోలుస్తూ ప్రశ్నలు సంధిస్తున్నారు.



**నాడు 'మా ఇల్లు చూడండి'.. నేడు 'లెక్క చెప్పండి'!**

తెలంగాణ రాజకీయాల్లో కొన్నేళ్లుగా హోమ్‌టూర్ల ట్రెండ్ పెరిగింది. నాయకుల ఇళ్లు, ప్రత్యేక గదులు, ఇంటీరియర్లు, జిమ్‌లు, హోమ్ థియేటర్లు, ఖరీదైన వస్తువులను కెమెరాల ముందు చూపించారు. అప్పట్లో ప్రచారానికి ఉపయోగపడిన ఈ వీడియోలే ఇప్పుడు శాశ్వత 'డిజిటల్ రికార్డు'గా మారాయి. వీడియోలో ఇల్లు చూసిన నెటిజన్లు అక్కడితో ఆగడం లేదు. "ఈ ఆస్తి అఫిడవిట్‌లో ఉందా?", "గత ఎన్నికల్లో ప్రకటించిన ఆస్తుల విలువ ఎంత?", "తర్వాత ఎంత పెరిగింది?" అంటూ ఎన్నికల అఫిడవిట్లను తవ్వుతున్నారు. దీంతో ఒకప్పుడు ఎన్నికల సమయంలో మిగతా 2లో..



# రిమ్స్ మంటల్లో.. రాజకీయం రగులుతోంది!

**రిమ్స్ టు పురపాలిక.. ఆదిలాబాద్‌లో మూడు పార్టీల హోరాహోరీ!**

**ఐదుగురు శిశువుల మృతితో అధికార కాంగ్రెస్‌పై విపక్షాల దాడి**

**21 స్థానాలతో పురపాలికలో అతిపెద్ద పక్షంగా బీజేపీ**

**చైర్‌పర్సన్ కాంగ్రెస్‌లో ఉన్నా.. సంఖ్యాబలంలో కమలానిదే పైచేయి**

**కంది శ్రీనివాస్‌రెడ్డికి నోటీసుతో కాంగ్రెస్‌లో విభేదాలపై చర్చ**

**జోగు రామన్న నేతృత్వంలో ప్రభుత్వంపై దూకుడు పెంచుతున్న బీఆర్ఎస్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** రిమ్స్‌లో ఐదుగురు నవ జాత శిశువుల మృతి.. పురపాలికలో మారిన సంఖ్యాబలం.. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు.. బీజేపీ దూకుడు.. బీఆర్ఎస్ నిరసనలు- ఆదిలాబాద్ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. రిమ్స్ ఘటనను మిగతా 2లో..



# లెక్కలతో రండి.. సీఎం సాబ్!

**8 వేల ఎకరాల ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**2,400 ఎకరాలు ఎక్కడ స్వాధీనం చేసుకున్నారో చెప్పాలి**

**నేతన్నల రూ.60 కోట్ల బకాయిలు.. 10 శాతం నూలు రాయితీపై నిలదీత**

**రైతుభరోసా నుంచి సాగునీటి వరకు కేటీఆర్ ప్రశ్నల వర్షం**

**సిరిసిల్ల పర్యటనకు ముందు సీఎంకు 10 పేజీల బహిరంగ లేఖ**



**హైదరాబాద్/సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందే రాజకీయ వేడి రాజుకుంది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆదివారం సీఎంకు 10 పేజీల బహిరంగ లేఖ రాశారు. భూములు, నేతన్నల ఉపాధి, రైతుభరోసా, సాగునీరు, విద్య, వైద్యం, సంక్షేమం, మౌలిక వసతుల వరకు అనేక అంశాలను ప్రస్తావిస్తూ ప్రశ్నలు సంధించారు. తాను లేవనెత్తిన అంశాలకు సమాధానాలు చెప్పడంతోపాటు సిరిసిల్లకు ఏం చేయబోతున్నారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని అసెంబ్లీలో చేసిన ఆరోపణలను కేటీఆర్ ప్రధానంగా ప్రస్తావించారు. ఆ భూములు ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఎవరి నుంచి ఎంత భూమిని స్వాధీనం చేసుకున్నారు? అనే పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలకు ఆధారాలుంటే ప్రజల ముందు పెట్టాలని, నిరూపించలేకపోతే సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. నేతన్నల సమస్యలపైనా సీఎంను నిలదీశారు. నేత కార్మికులకు చెల్లించాల్సిన రూ.60 కోట్ల మిగతా 2లో..



# మహాపుష్కరాలకు.. బాసర ముస్తాబు!

- రూ.20 కోట్లతో గోదావరి ఘాట్లకు కొత్త రూపు
- పూడికతీత పనుల్లో నిమగ్నమైన యంత్రాంగం
- కొత్త ఘాట్ల నిర్మాణం.. పాతవాటికి మరమ్మతులు
- రూ.354 కోట్లతో సరస్వతి ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్
- రహదారులు, తాగునీరు, క్యూ కాంప్లెక్స్‌లపై ప్రత్యేక దృష్టి
- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు మహాపుష్కరాలు

వివరాలు 2లో..

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్27(మన విశ్వం):** ములుగు కలెక్టరేట్ ప్రారంభమైంది.. కరీంనగర్ కలెక్టరేట్‌కు ముహూర్తం ఖరారైంది.. మరి వరంగల్ సంగతేంటి? కోట్ల రూపాయలతో నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నెలల కిందటే దాదాపు సిద్ధమైనా ప్రారంభోత్సవంపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ఓరుగల్లులో చర్చనీయాంశంగా మారింది. జూన్‌లోనే కొత్త కలెక్టరేట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు. సెప్టెంబర్ ముగుస్తున్నా ప్రారంభ తేదీపై అధికారిక ప్రకటన లేకపోవడంతో 'వరంగల్ కలెక్టరేట్‌కు గ్రహణం వీడేదెప్పుడు?' అన్న ప్రశ్న ప్రజల నుంచి వినిపిస్తోంది. ఆజంజాహి మిల్స్ ప్రాంగణంలో సుమారు రూ.80 కోట్లతో వరంగల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని నిర్మించారు. సుమారు 1.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మించిన ఈ భవనానికి 2023 జూన్ 17న శంకుస్థాపన జరిగింది. 18 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ పనులు ఆలస్యమయ్యాయి. ఈ ఏడాది మార్చి నాటికి ప్రధాన నిర్మాణం చివరి దశకు మిగతా 2లో..

# వరంగల్ కలెక్టరేట్‌కు.. గ్రహణం వీడేదెన్నడు?

**రూ.80 కోట్లతో నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయం**

**జూన్‌లోనే ప్రారంభిస్తారన్న అంచనాలు.. సెప్టెంబర్ ముగుస్తున్నా ముహూర్తం కరువు**

**ములుగు కలెక్టరేట్ ఇప్పటికే ప్రారంభం.. కరీంనగర్‌కు 30న ముహూర్తం**

**వరంగల్‌లో మాత్రం ఇంకా కొనసాగుతున్న అనుబంధ పనులు**

**హనుమకొండలో తాత్కాలిక కలెక్టరేట్.. వేర్వేరు ప్రాంతాల్లో శాఖలు**

**కొత్త భవనం తలుపులు తెరుచుకునేదెప్పుడని ఓరుగల్లు ప్రజల ప్రశ్న**






# ప్లేటులో రుచి.. వంటింట్లో అపరిశుభ్రత!

## ఉమ్మడి నల్గొండలో హోటల్ ఫుడ్ ఎంత సేఫ్..? కొండమల్లెపల్లి తనిఖీలతో తెరపైకి ఆహార భద్రత

**బొద్దింకలు.. పాడైన బిర్యానీ, చేపలు.. సింథటిక్ రంగులు గుర్తింపు**

**ప్లేటు మెరిస్తే సరిపోతుందా?.. వంటగది పరిస్థితి ఏంటన్న ప్రశ్న**

**హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో విస్తృత తనిఖీల అవసరం**

**నల్గొండ, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** వేడివేడిగా ప్లేటులోకి వచ్చే బిర్యానీ.. ఘుమఘుమలాడే కూరలు.. చూడగానే నోరూ రించే వంటకాలు. కానీ వాటి వెనుక వంటగది పరిస్థితి ఏంటి? మనం డబ్బులు పెట్టి తింటున్న ఆహారం ఎంత సురక్షితం? కొండమల్లెపల్లిలో ఆహార భద్రత అధికారుల తాజా తనిఖీలు ఇప్పుడు ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కొండమల్లెపల్లి మిగతా 2లో..

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

# శబ్దం మింగేస్తున్న ప్రశాంతత!

కాలుష్యం అంటే కంటికి కనిపించేదే కాదు. కనిపించకుండా మనిషి ఆరోగ్యాన్ని, ప్రశాంతతను క్రమంగా కబళించేదీ కాలుష్యమే. అలాంటి ప్రమాదాల్లో శబ్ద కాలుష్యం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారుతోంది. రహదారులపై హారన్ల మోత, నిర్మాణ పనుల శబ్దాలు, పరిశ్రమల గర్జనలు, బహిరంగ కార్యక్రమాల్లో భారీ ధ్వని పరికరాలు.. ఇలా నిత్యం మన చుట్టూ శబ్దం హద్దులు దాటుతోంది. సందడి పేరుతో మొదలైన మోత చివరకు ప్రశాంతంగా జీవించే హక్కునే ప్రశ్నార్థకం చేస్తోంది.

ఒకప్పుడు రాత్రి అంటే నిశ్శబ్దం. ఇప్పుడు నగరాలు, పట్టణాల్లో అర్ధరాత్రి దాటినా వాహనాల హారన్లు, వేడుకల శబ్దాలు, యంత్రాల మోత వినిపిస్తూనే ఉన్నాయి. విచిత్రమేమిటంటే.. ఈ శబ్దానికి మనం ఎంతగా అలవాటుపడ్డామంటే దాన్నో కాలుష్యంగా గుర్తించడం కూడా మానేస్తున్నాం. సమస్య అక్కడే మొదలవుతోంది. చెవులకు అలవాటైనంత మాత్రాన శరీరంపై దాని ప్రభావం ఆగిపోదు.

అధిక శబ్దం వినికిడి సామర్థ్యానికే పరిమితమైన సమస్య కాదు. నిద్రకు ఆటంకం, చిరాకు, ఒత్తిడి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు కారణమవుతుంది. దీర్ఘకాలం అధిక శబ్దానికి గురికావడం శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, రోగులపై దీని ప్రభావం మరింత ఎక్కువ. నిద్రపోవాల్సిన సమయంలోనూ మెదడుకు విశ్రాంతి దొరకని పరిస్థితి ఏర్పడితే దాని మూల్యం చివరకు ఆరోగ్యంతోనే చెల్లించాల్సి వస్తుంది.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి విశ్రాంతి కావాలి. విద్యార్థికి చదువుకునేందుకు ఏకాగ్రత అవసరం. వృద్ధులకు ప్రశాంతత కావాలి. అందుకే ఆసుపత్రులు, విద్యాసంస్థలు, న్యాయస్థానాల పరిసరాలను నిశ్శబ్ద ప్రాంతాలుగా పరిగణిస్తున్నారు. కానీ అక్కడే హారన్లు మోగిస్తూ, భారీ శబ్దాలతో కార్యక్రమాలు నిర్వహిస్తుంటే నిబంధనలు ఉండి ప్రయోజనం ఏమిటి? చట్టం కాగితంపై ఉండటం కాదు.. వీధిలో అమలవడం ముఖ్యం.

మన ఆనందం మరొకరికి ఇబ్బందిగా మారకూడదన్న కనీస సామాజిక స్పృహ కూడా అవసరం. పండుగైనా, పెళ్లైనా, రాజకీయ కార్యక్రమమైనా, వ్యక్తిగత వేడుకైనా హద్దులు ఉండాలి. అర్ధరాత్రి వరకు భారీ శబ్దంతో సంగీతం వినిపించడం ఆనందానికి కొలమానం కాదు. ట్రాఫిక్‌లో ప్రతి క్షణం హారన్ మోగించడం తొందరకు పరిష్కారం కాదు. మనకు కొన్ని క్షణాల ఉత్సాహాన్ని ఇచ్చే శబ్దం.. పక్కనే ఉన్న రోగికి, చిన్నారికి, విద్యార్థికి గంటల తరబడి ఇబ్బందిని మిగల్చవచ్చు.

శబ్ద కాలుష్యం మనుషులతోనే ఆగిపోదు. పక్షులు, జంతువుల సహజ జీవనంపైనా ప్రభావం చూపుతుంది. ప్రకృతిలో ప్రతి జీవికి ధ్వనితో ముడిపడిన ఒక వ్యవస్థ ఉంటుంది. మనిషి సృష్టిస్తున్న మితిమీరిన శబ్దం ఆ సహజ వ్యవస్థలోకి చొరబడుతోంది. అందుకే శబ్ద నియంత్రణను కేవలం ప్రజా అసౌకర్యానికి సంబంధించిన అంశంగా కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా చూడాలి.

నిబంధనలు ఉల్లంఘించినప్పుడు చర్యలు తీసుకోవడంతోనే సమస్య పరిష్కారం కాదు. ముందుగా ఉల్లంఘనలు జరగకుండా నిరోధించే వ్యవస్థ కావాలి. స్థానిక సంస్థలు, కాలుష్య నియంత్రణ అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలి. నిశ్శబ్ద ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. నిర్మాణ పనులకు సమయ పరిమితులు పాటించాలి. భారీ ధ్వని పరికరాల వినియోగంపై నియంత్రణ కచ్చితంగా అమలవాలి. పట్టణ ప్రణాళికలో పచ్చదనం, శబ్ద నిరోధక ఏర్పాట్లకూ ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల ప్రవర్తనలోనూ మార్పు రావాలి. అవసరం లేకుండా హారన్ మోగించకపోవడం, వేడుకల్లో శబ్దాన్ని పరిమితుల్లో ఉంచడం, రాత్రివేళ ఇతరుల విశ్రాంతిని గౌరవించడం వంటి చిన్న మార్పులే పెద్ద పరిష్కారానికి పునాది. ప్రశాంతంగా జీవించడం మన హక్కు అయితే.. ఇతరుల ప్రశాంతతను కాపాడటం మన బాధ్యత.

అభివృద్ధి అంటే ఎత్తైన భవనాలు, విశాలమైన రహదారులు, పెరిగిన వాహనాలు మాత్రమే కాదు. మనిషి హాయిగా ఊపిరి పీల్చుకుని, ప్రశాంతంగా నిద్రపోయి, ఆరోగ్యంగా జీవించగల వాతావరణం కూడా అభివృద్ధికి కొలమానమే. నిశ్శబ్దం విలాసం కాదు.. ఆరోగ్యకరమైన జీవితానికి అవసరం. శబ్దం హద్దుల్లో ఉంటే సందడి. హద్దులు దాటితే కాలుష్యం. ఆ తేడాను గుర్తించకపోతే మనం కోల్పోయేది కేవలం నిశ్శబ్దం కాదు.. మన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, జీవన నాణ్యత కూడా!

**- నమిండ్ల. ప్రమోద్, ఎడిటర్**

# గొప్పలకు పోయిన 'హోమ్ టూర్లే'.. ఇప్పుడు కొంప ముంచుతున్నాయా?

**మొదటిపేజీ తరువాయి**

మాత్రమే చర్చకు వచ్చే ఆస్తుల వివరాలు ఇప్పుడు సోషల్ మీడియా రాజకీయాల్లోనూ కీలకంగా మారుతున్నాయి. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హోమ్‌టూర్‌లో కనిపించిన వెండి మంచం సహా ప్రత్యేక ఫర్నిచర్ వీడియో కూడా గతంలో సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు వచ్చింది.

**భూముల లొల్లితో మరింత హీట్**

రాష్ట్రంలో తాజాగా భూములు, ఫామ్‌హౌస్‌లు, నేతల ఆస్తుల చుట్టూ అధికార–ప్రతిపక్షాల మధ్య సాగుతున్న రాజకీయ పోరు ఈ చర్చకు మరింత వేడి పెంచింది. ఎర్రవల్లి నుంచి జన్వాడ వరకు పలువురు నేతలు, వారి కుటుంబాలతో ముడిపెడుతూ భూములపై ఆరోపణలు–ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ పరిధిలోనూ 16 భూ అంశాలు ఉన్నాయి. జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి తదితరులతో ముడిపెడుతున్న భూ అంశాలు కూడా పరిశీలన పరిధిలో ఉన్నాయి. అయితే విచారణ పూర్తికాకముందే వాటిని అక్రమ ఆస్తులుగా నిర్ధారించలేం.

**నాయకులే ఇచ్చిన 'డిజిటల్ రికార్డు'!**

ఇప్పటి రాజకీయాల్లో నాయకులకు ఎదురవుతున్న కొత్త సవాల్ ఇదే. ఇవి ప్రత్యర్థులు రహస్యంగా చిత్రీకరించిన వీడియోలు కావు. చాలా సందర్భాల్లో నాయకులే ప్రచారం కోసం కెమెరాలను ఇంట్లోకి తీసుకెళ్లి తమ జీవనశైలిని ప్రజలకు చూపించారు. ఒకసారి ఇంటర్నెట్‌లోకి వచ్చిన ఆ దృశ్యాలు ఏళ్ల తర్వాత కూడా తిరిగి బయటకు వస్తున్నాయి. హోమ్‌టూర్‌లో ఖరీదైన వస్తువులు కనిపించడమే అక్రమ సంపాదనకు ఆధారం కాదు. కానీ ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో ప్రకటించిన ఆస్తులు ఎంత? గత అఫిడవిట్‌తో పోలిస్తే ఎంత పెరిగాయి? భూముల రికార్డుల్లో ఏముంది? అనే ప్రశ్నలు వేసేందుకు మాత్రం పాత వీడియోలు కొత్త దారిని తెరుస్తున్నాయి. నిన్నటి వరకు ప్రచారానికి ఉపయోగపడిన 'హోమ్ టూర్'.. నేడు ప్రజల చేతిలో 'డిజిటల్ ఆడిట్'గా మారుతోంది. రాజకీయ నాయకులు స్వయంగా కెమెరా ముందు పెట్టిన జీవనశైలే ఏళ్ల తర్వాత వారి ఆస్తులపై ప్రశ్నలకు కారణమవుతుండటం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతోంది. నాడు హోమ్‌టూర్‌తో వ్యూస్.. నేడు అదే వీడియోతో 'లెక్కల' ప్రశ్నలు!

# రిమ్స్ మంటల్లో.. రాజకీయం రగులుతోంది!

**మొదటిపేజీ తరువాయి**

ముందుపెట్టి విపక్షాలు అధికార కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుంటుండగా.. పురపాలికలో 21 మంది కౌన్సిలర్లతో అతిపెద్ద పక్షంగా ఉన్న బీజేపీ తన పట్టును పెంచుకునే ప్రయత్నంలో ఉంది. మరోవైపు మాజీ మంత్రి జోగు రామన్న నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ పరిణామాలకు కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు తోడవడంతో మూడు పార్టీల మధ్య రాజకీయ పోరు ఆసక్తికరంగా మారింది. రిమ్స్ ఘటన ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారింది. ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో అగ్నిప్రమాదం అనంతరం శిశువులను తరలించగా, ఐదుగురు మృతి చెందారు. ప్రభుత్వం ఘటనపై విచారణకు ఆదేశించడంతో పాటు ఆస్పత్రుల్లో విద్యుత్, అగ్నిమాపక, భవన భద్రత తనిఖీలకు చర్యలు చేపట్టింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రిమ్స్‌ను పరిశీలించారు.

**విపక్షాలకు 'రిమ్స్' అస్త్రం**

బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ నిర్లక్ష్యమే ఘటనకు కారణమంటూ విమర్శలు పెంచారు. మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్ తదితరులు రిమ్స్‌ను సందర్శించి బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో రిమ్స్ ఘటన వైద్య వ్యవస్థపై చర్చను దాటి రాజకీయ అంశంగా మారింది.

**పురపాలికలో '21' లెక్క!**

49 వార్డుల ఆదిలాబాద్ పురపాలికలో బీజేపీ 21 స్థానాలతో అతిపెద్ద పక్షంగా నిలిచింది. కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6, ఎంఐఎం 6 స్థానాలు గెలవగా ఐదుగురు స్వతంత్రులు విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన బండారి అనూష ఇతరుల మద్దతుతో చైర్‌పర్సన్‌గా ఎన్నికై అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. చైర్‌పర్సన్ కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ సంఖ్యాబలంలో బీజేపీయే అతిపెద్ద పక్షం. దీంతో పురపాలికపై పట్టును నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కు కీలకంగా మారగా.. తన సంఖ్యాబలాన్ని రాజకీయ బలంగా మార్చుకోవడం బీజేపీ ముందున్న సవాల్‌గా మారింది.

**కాంగ్రెస్‌లో అంతర్గత సెగ**

ఇదే సమయంలో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలపై చర్చ జరుగుతోంది. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డికి ఉట్నూర్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలోని వివాదానికి సంబంధించి పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. మరికొందరు నేతలకు కూడా వేర్వేరు ఘటనలపై నోటీసులు రావడంతో పార్టీలో సమన్వయం అంశం తెరపైకి వచ్చింది.

**పట్టు కోసం బీఆర్ఎస్**

మరోవైపు మాజీ మంత్రి జోగు రామన్న నేతృత్వంలో బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో దూకుడు పెంచుతోంది. ప్రభుత్వ హామీలు, స్థానిక సమస్యలపై నిరసనలు కొనసాగిస్తూనే రిమ్స్ ఘటనను ముందుపెట్టి ప్రభుత్వంపై విమర్శలు తీవ్రం చేస్తోంది. దీంతో ఆదిలాబాద్‌లో మూడు పార్టీలకూ ఇప్పుడు కీలక పరీక్ష ఎదురవుతోంది. కాంగ్రెస్‌కు ప్రభుత్వ పనితీరుతో పాటు అంతర్గత సమన్వయం.. బీజేపీకి పురపాలిక సంఖ్యాబలాన్ని రాజకీయ పట్టుగా మార్చుకోవడం.. బీఆర్ఎస్‌కు కోల్పోయిన బలాన్ని తిరిగి సాధించడం ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. రిమ్స్‌లో మొదలైన వేడి.. పురపాలికలో సంఖ్యల పోరు.. కాంగ్రెస్‌లో అంతర్గత సెగ.. బీజేపీ, బీఆర్ఎస్ కదలికలు---ఆదిలాబాద్ రాజకీయాలను మరింత వేడెక్కిస్తున్నాయి.

# గోదావరి ఉగ్రరూపం.. తొలి ప్రమాద హెచ్చరిక!

ఉదయం 39.20 అడుగులు.. సాయంత్రానికి 43 అడుగులు

గంటగంటకూ పెరిగిన నీటిమట్టం.. భద్రాచలం వద్ద ఉద్ధృతి

ఎగువ నుంచి పోటెత్తుతున్న భారీ వరద

స్నానఘట్టాల మెట్లు నీటమునక.. తీర ప్రాంతాల్లో అప్రమత్తత

తాలిపేరు ఆరు గేట్లు ఎత్తి 7,922 క్యూసెక్కుల విడుదల

లోతట్టు ప్రాంతాలపై అధికార యంత్రాంగం ప్రత్యేక నిఘా

భద్రాచలం, సెప్టెంబర్ 27 (మన విశ్వం): గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద పోటెత్తడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం గంటగంటకూ పెరుగుతోంది. ఆదివారం ఉదయం 5 గంటలకు 39.20 అడుగులుగా ఉన్న నీటిమట్టం.. సాయంత్రం 5 గంటలకు 43 అడుగులకు చేరింది. దీంతో అధికారులు తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఒక్కరోజులోనే దాదాపు నాలుగు అడుగులు పెరగడంతో గోదావరి పరివాహక, లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేశారు. రెండు రోజుల కిందట సుమారు 17 అడుగుల వద్ద ఉన్న గోదావరి.. ఎగువ నుంచి భారీ ప్రవాహాలు చేరడంతో ఒక్కసారిగా ఉప్పొంగింది. ఆదివారం ఉదయానికే 40 అడుగుల మార్కును దాటగా.. ఆ తర్వాత కూడా పెరుగుతూ తొలి ప్రమాద హెచ్చరిక స్థాయిని తాకింది. వరద ఉద్ధృతితో భద్రాచలం స్నానఘట్టాల వద్ద మెట్లు నీటమునిగాయి.

# దశాబ్దాల అర్బన్ ల్యాండ్ సీలింగ్ చిక్కులకు.. మోక్షం!

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి తెలిపారు. ఇప్పటికే 22ఏ సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయడంతోపాటు జీవో 118, జీవో 76కు అనుగుణంగా మెమోలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 22ఏ జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు వివరించారు. తాజాగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తులపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడంతో మరో కీలక భూ సమస్య పరిష్కారం దిశగా అడుగు పడిందని పొంగులేటి పేర్కొన్నారు. అర్హత ఉన్న కేసులను పరిశీలించి చట్టం, నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధీకరిస్తామని స్పష్టం చేశారు. మిగిలిన 22ఏ సమస్యలనూ వేగంగా పరిష్కరిస్తామని, దశాబ్దాలుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# మహాపుష్కరాలకు.. బాసర ముస్తాబు!

రూ.20 కోట్లతో గోదావరి ఘాట్లకు కొత్త రూపు

పూడికతీత పనుల్లో నిమగ్నమైన యంత్రాంగం

కొత్త ఘాట్ల నిర్మాణం.. పాతవాటికి మరమ్మతులు

రూ.354 కోట్లతో సరస్వతి ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

రహదారులు, తాగునీరు, క్యూ కాంప్లెక్స్‌లపై ప్రత్యేక దృష్టి

2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు మహాపుష్కరాలు

ముధోల్ (బాసర), సెప్టెంబర్ 27 (మన విశ్వం): గోదావరి మహాపుష్కరాలకు బాసర ముస్తాబవుతోంది. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే మహాపుష్కరాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో ముందస్తు ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. గోదావరి ఘాట్ల పునరుద్ధరణ, విస్తరణ, కొత్త ఘాట్ల నిర్మాణం కోసం రూ.20 కోట్లతో పనులు చేపట్టారు. ఇప్పటికే శంకుస్థాపనలు పూర్తికాగా.. ప్రస్తుతం ఘాట్ల వద్ద పూడికతీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

గతంలో గోదావరికి వచ్చిన భారీ వరదలతో ఘాట్ల మెట్లపై ఇసుక, మట్టి పేరుకుపోయింది. దీంతో జేసీబీలను రంగంలోకి దించిన అధికారులు పూడిక, బురదను తొలగిస్తున్నారు. పుష్కరాల నాటికి ఘాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతోపాటు భక్తులు సురక్షితంగా పుణ్యస్నానాలు చేసేలా నదీతీరాన్ని తీర్చిదిద్దుతున్నారు.

**కొత్త ఘాట్లు.. పాతవాటికి కొత్త హంగులు**

పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కొత్త పుష్కర ఘాట్లను నిర్మించడంతోపాటు ప్రస్తుతం ఉన్న ఘాట్లకు మరమ్మతులు చేపట్టనున్నారు. రాకపోకలకు అనువైన రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పుష్కరాల్లో ఎదురైన ట్రాఫిక్, పారిశుద్ధ్య సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

**అమ్మవారి ఆలయానికీ కొత్త రూపు**

పుష్కరాల పనులతోపాటు బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ సమగ్ర అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. రూ.354 కోట్ల మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా ఆలయ విస్తరణతో పాటు క్యూ కాంప్లెక్స్, రహదారులు, తాగునీరు తదితర శాశ్వత మౌలిక వసతులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

పుష్కరాలకు ఇంకా నెలల సమయం ఉన్నప్పటికీ ముందుగానే పనులు వేగవంతం చేయడంతో చివరి నిమిషం హడావుడికి తావులేకుండా చూడాలని యంత్రాంగం భావిస్తోంది. ఘాట్ల నుంచి అమ్మవారి ఆలయం వరకు ప్రతిపాదిత పనులు సకాలంలో పూర్తయితే.. 2027 గోదావరి మహాపుష్కరాలకు బాసర సరికొత్త రూపుతో భక్తులకు స్వాగతం పలకనుంది.

# లెక్కలతో రండి.. సీఎం సాబ్!



**మొదటిపేజీ తరువాయి**

బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? 10శాతం నూలు రాయితీ ఎప్పుడు విడుదల చేస్తారు? రూ.5 లక్షల నేతన్న బీమాను ఎప్పుడు పునరుద్ధరిస్తారు? సిరిసిల్లలో నూలు నిల్వ కేంద్రాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరలు, పాఠశాల ఏకరూప దుస్తులు సహా ప్రభుత్వ వస్త్ర ఆర్డర్లతో నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని కోరారు. పెద్దూరు వస్త్ర తయారీ పార్కు, నేత పార్కు భవిష్యత్తుపైనా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల అంశంలోనూ ప్రశ్నల వర్షం కురిపించారు. రైతుభరోసా బకాయిలు ఎప్పుడు ఇస్తారు? ఎకరానికి రూ.15 వేల హామీ ఏమైంది? రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారు? రైతుబీమాను ఎప్పుడు పునరుద్ధరిస్తారు? అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నుంచి ఎగువ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారు? పంపిణీ కాలువలు, చెరువులు, చెక్‌డ్యాంలకు ఎన్ని నిధులు కేటాయిస్తారో ప్రకటించాలని కోరారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, వైద్య సదుపాయాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, సెస్‌తో పాటు ఆసరా పింఛన్లు, మహాలక్ష్మి, కల్యాణలక్ష్మి తదితర అంశాలనూ కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల లెక్కలను పేర్కొంటూ పెండింగ్ పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. సిరిసిల్లకు వస్తున్న ముఖ్యమంత్రి రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా నేతన్నలు, రైతులు, యువత, మహిళలు, నిరుపేదలకు ఏం చేయబోతున్నారో స్పష్టంగా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దీంతో సీఎం పర్యటనకు ముందే కేటీఆర్ బహిరంగ లేఖ సిరిసిల్ల రాజకీయాలను వేడెక్కించింది.

# ప్లేటులో రుచి.. వంటింట్లో అపరిశుభ్రత!

**మొదటిపేజీ తరువాయి**

మండల కేంద్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో జిల్లా ఆహార భద్రత అధికారి ఎస్.శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సాగర్ రోడ్డులోని హెచ్7 హోటల్‌లో తనిఖీ సందర్భంగా వంటగది అపరిశుభ్రంగా ఉండటంతోపాటు బొద్దింకలు, పాడైన బిర్యానీ, చేపలు, సింథటిక్ రంగులను గుర్తించినట్లు సమాచారం. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

**ఒక్క హోటల్‌తో ప్రశ్న ఆగుతుందా?**

కొండమల్లెపల్లిలో బయటపడిన పరిస్థితి ఒక్క హోటల్‌కే పరిమితమా? లేక ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి పరిస్థితులున్నాయా? అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, భువనగిరి, చౌటుప్పల్ వంటి ప్రధాన పట్టణాల్లో రోజూ వేలాది మంది హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో ఆహారం తీసుకుంటున్నారు. అందుకే ఒకచోట తనిఖీలతో సరిపెట్టకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపట్టాల్సిన అవసరం కనిపిస్తోంది.

**ప్లేటు కనిపిస్తుంది.. వంటగది కనిపించదు!**

వినియోగదారుడి ముందుకొచ్చేది అందంగా అలంకరించిన ప్లేటు మాత్రమే. ఆ ఆహారం తయారయ్యే వంటగది ఎలా ఉందో చాలామందికి తెలియదు. మాంసం, చేపలను ఎంతకాలం నిల్వ చేస్తున్నారు? వంటనూనెను ఎన్నిసార్లు ఉపయోగిస్తున్నారు? అనుమతించిన రంగులనే వాడుతున్నారా? ఫ్రిజ్‌లలో ఆహార పదార్థాల నిల్వ సక్రమంగా ఉందా? వంటగది పరిశుభ్రంగా ఉందా? తాగునీరు సురక్షితమేనా?ఇవన్నీ ప్రజల ఆరోగ్యంతో నేరుగా ముడిపడిన అంశాలే.

**ఉమ్మడి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ అవసరమా?**

కొండమల్లెపల్లి తనిఖీల్లో వెల్లడైన అంశాలు ఉమ్మడి నల్గొండలో ఆహార భద్రతపై విస్తృత తనిఖీల అవసరాన్ని ముందుకు తెస్తున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్లతోపాటు బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, మాంసాహార విక్రయ కేంద్రాలు, ఆహార నిల్వ కేంద్రాల్లో తనిఖీలు విస్తృతం చేస్తేనే క్షేత్రస్థాయి పరిస్థితిపై స్పష్టత వస్తుంది. నిబంధనలు పాటించే వ్యాపారులకు ఇబ్బంది లేకుండా.. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే నిర్లక్ష్యంపై మాత్రం కఠిన చర్యలు అవసరం. తనిఖీలు జరిగినప్పుడు మాత్రమే శుభ్రం చేయడం కాకుండా ప్రతిరోజూ ఆహార భద్రత ప్రమాణాలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ అవసరం. ఎందుకంటే వినియోగదారుడు హోటల్‌లో కొనేది కేవలం ఒక ప్లేట్ భోజనం కాదు.. అది సురక్షితంగా ఉంటుందన్న నమ్మకాన్ని కూడా. కొండమల్లెపల్లి తనిఖీలు ఇప్పుడు ఉమ్మడి నల్గొండ ముందుంచుతున్న ప్రశ్న ఒక్కటే.. ప్లేటు మెరిస్తే సరిపోతుందా?.. వంటగది సంగతేంటి?

# వరంగల్ కలెక్టరేట్‌కు.. గ్రహణం వీడేదెన్నడు?

**మొదటిపేజీ తరువాయి**

చేరగా, ఫర్నిచర్, ఉద్యానవనం తదితర పనులు పూర్తి చేసి జూన్‌లో ప్రారంభించాలన్న యోచన ఉన్నట్లు అప్పట్లో వెల్లడైంది.

**జూన్ పోయింది.. సెప్టెంబర్ కూడా!**

జూన్‌లో ప్రారంభిస్తారన్న అంచనాలు నెరవేరలేదు. ఆ తర్వాత కూడా పలుమార్లు ప్రారంభోత్సవంపై చర్చ జరిగినా ముహూర్తం ఖరారు కాలేదు. తాజాగా కొత్త కలెక్టరేట్ కింది అంతస్తు కిటికీలకు గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు రూ.11.82 లక్షల అంచనాతో సెప్టెంబర్‌లో మరో టెండర్ పిలవడం గమనార్హం. ప్రధాన భవనం దాదాపు సిద్ధమైన తర్వాత కూడా అనుబంధ పనులు కొనసాగుతుండటంతో ప్రారంభం మరింత ఆలస్యమవుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ములుగు అయింది.. కరీంనగర్‌కు ముహూర్తం!**

ఇదే సమయంలో ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఇప్పటికే ప్రారంభమైంది. మరోవైపు కరీంనగర్ నూతన కలెక్టరేట్‌ను సెప్టెంబర్ 30న ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరంగల్ సముదాయం కూడా దాదాపు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రారంభ తేదీ మాత్రం ఖరారు కాకపోవడం స్థానికంగా చర్చకు దారితీస్తోంది.

**ప్రజలకు తప్పని తిప్పలు**

కొత్త సమీకృత కార్యాలయాల సముదాయం అందుబాటులోకి రాకపోవడంతో వరంగల్ జిల్లా పరిపాలన హనుమకొండలోని తాత్కాలిక కలెక్టరేట్ నుంచే కొనసాగుతోంది. వివిధ శాఖల కార్యాలయాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో పనుల కోసం వచ్చే ప్రజలు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరగాల్సి వస్తోంది. అన్ని కీలక శాఖలు ఒకే ప్రాంగణంలోకి వస్తే ప్రజలకు సమయం, ప్రయాణ భారం తగ్గడంతోపాటు పరిపాలనా సమన్వయం మెరుగుపడనుంది.

**ఆలస్యానికి కారణమేంటి?**

వరంగల్ కలెక్టరేట్ ప్రారంభం ఆలస్యంపై రాజకీయ కారణాలున్నాయంటూ వివిధ వర్గాల నుంచి ఆరోపణలు వినిపించినప్పటికీ, ఆలస్యానికి అదే కారణమని ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. దీంతో భవనం దాదాపు సిద్ధమైన తర్వాత కూడా ప్రారంభ తేదీ ఎందుకు ఖరారు కావడం లేదన్న ప్రశ్న మాత్రం మిగిలే ఉంది. రూ.80 కోట్లతో నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయం ప్రజలకు అందుబాటులోకి వస్తే జిల్లా పాలన ఒకేచోట నుంచి సాగనుంది. ములుగు తలుపులు తెరిచింది.. కరీంనగర్‌కు ముహూర్తం వచ్చేసింది.. మరి వరంగల్‌కు ఎప్పుడు? ఇప్పుడు ఓరుగల్లు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుతున్న సమాధానం ఇదే.

# దళిత హక్కుల సాధనకు అణగారిన గొంతులన్నీ ఏకం కావాలి



**నల్లబెల్లి,సెప్టెంబర్ 27(మన విశ్వం):** సమాజ మార్పు కోసం ప్రశ్నించే అణగారిన దళిత గొంతులన్నీ ఏకమై, దళితుల హక్కుల సాధనకు ఉద్యమించాలని దళిత మేధా శక్తి వ్యవస్థాపక ఆవిర్భావ సభ్యులు కొయ్యడ కుమారస్వామి, బోట్ల దయాకర్ పిలుపునిచ్చారు.దళితులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడంతో పాటు దళిత సమాజ అభివృద్ధి కోసం సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. దళిత సంఘాల ఐక్య తతో దళిత పల్లెల్లో ఆ త్మవిశ్వాసం, మనోధైర్యం పెంపొం దుతాయని పేర్కొన్నారు. దళితుల్లో ఉన్న చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి ఐక్యత, హక్కులు, రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పిల పునిచ్చారు.ఈ సందర్భంగా దళిత మేధా శక్తి దస్త గిరిపల్లి గ్రామ కమిటీని ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సంగి సురేష్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి సంపత్, అధికార ప్రతినిధిగా సంగి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా పెంబర్తి సదయ్య, సహాయ కార్యదర్శిగా సంగి ప్రశాంత్, కోశా ధికారిగా రుద్రారపు వినోద్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా సంగి పెద్దమొగిలి, రేణుకుంట్ల ప్రశాంత్, లడ్డునూరి రాజయ్యలను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో దళిత మేధా శక్తి మండల నాయకుడు పెంబర్తి విష్ణుతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 27(మన విశ్వం):** మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంతో పాటు సామాజిక సేవా రంగాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలను పలువురు స్మరించుకున్నారు.ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి కులబంధువులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హరిత యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా ముత్యాల కుమాం
- ప్రధాన కార్యదర్శిగా రామిని నాగరాజు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** హరిత యూత్ నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షుడు పిట్టల ప్రవీణ్ సమ క్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యాల కుమార్,ప్రధాన కార్య దర్శిగా రామిని నాగరాజు,కోశాధి కారిగా భూర వికాస్,ఉపాధ్యక్షుడిగా మేడిపల్లి లక్ష్మణ్, ముఖ్య సలహాదారుడిగా వైనాల మధు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కర్ణకంటి నవీన్, మేడిపల్లి రాజుగౌడ్, కోటగిరి రంజిత్, బూర సాయి, కర్ణకంటి కిరణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులుగా మా ట్లాడుతూ యువతను ఏక తాటి పైకి తీసుకొచ్చి సామాజిక సేవతో పాటు గ్రామా భివృద్ధి కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు. హరిత యూత్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, గ్రామ పరిశుభ్రత, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గసభ్యులను గ్రామస్థులు, యువకులు అభినందించారు.

# త్యాగం ధైర్యానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27(మన విశ్వం):** తెలంగాణ చరిత్రలో త్యాగం, ధైర్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్టాప్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పద వులను సైతం తృణప్రాయంగా వదిలి, తొలి మలిదశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు తెలంగాణ కోసం ఆయన చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వ ర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పద్మశాలి సంఘం సభ్యులు మునిపల్లి జనార్ధన్, దత్తాత్రేయ, బేతి గోపాల్, హరినారాయణ, అనంతరాములు, లక్ష్మీనరసింహులు, తోట రాములు, నాయికోటి ప్రభాకర్‌తో పాటు నాయకులు మల్లేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, బిక్షపతి, ఎండీ ఆజమ్, సాజిత్, ముంతాజ్, బ్రహ్మా నందచారి, హను మంతు, జయకృష్ణ, చంద్ర శేఖర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు



**మంచిర్యాల, సెప్టెంబర్ 27(మన విశ్వం ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నీలకంటేశ్వర్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలకంటేశ్వర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు సమానత్వం, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడారని కొనియాడారు..తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 2027 గోదావరి మహాపుష్కరాలు వేగం పుంజుకున్న సన్నాహాలు



- ఘాట్ల వద్ద పూడికతీత పనుల్లో నిమగ్నమైన అధికారులు

**ముధోల్(బాసర) సెప్టెంబర్ 27(మన విశ్వం):** బాసర పుణ్యక్షేత్రంలో 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి మహా పుష్కరాల ముందస్తు సన్నాహక పనులు శరవేగంగా పుంజుకున్నాయి.12 ఏళ్ల కొకసారి వచ్చే ఈ మహోత్సవానికి దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా గోదావరి తీరాన ఘాట్ల పునరుద్ధరణ, విస్తరణ, మరియు ఆధునికీకరణ పనుల కోసం రూ.20 కోట్లను మంజూరు చేసింది. ఇటీవలే ఈ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి.చురుగ్గా సాగుతున్న పూడికతీత పనులగతంలో గోదావరి నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఇక్కడి పుష్కర ఘాట్ల మెట్లపై దట్టంగా ఇసుక, మట్టి పేరుకుపోయాయి. పుష్కరాల సమయానికి ఘాట్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రస్తుతం భారీ యంత్రాల (జెసిబి) సహాయంతో ఘాట్లపై ఉన్న పూడికను, బురదను ముమ్మరంగా తొలగిస్తున్నారు.నదీ తీరాన్ని భక్తుల స్నానాలకు అనుకూలంగా మార్చేందుకు సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. కొత్త ఘాట్ల నిర్మాణం.. ఆలయాల అభివృద్ధిప్రభుత్వం కేటాయించిన రూ. 20 కోట్ల నిధులతో ప్రస్తుతం ఉన్న పాత ఘాట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు, పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సరికొత్త పుష్కర ఘాట్లను నిర్మించనున్నారు. కేవలం ఘాట్లే కాకుండా,బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించి రూ.354 కోట్లతో ఇతర విస్తరణ పనులను కూడా సమాంతరంగా చేపడుతున్నారు. పుష్కరాల నాటికి శాశ్వత ప్రాతి పదికన రహదారులు, తాగునీరు, క్యూ కాంప్లెక్స్ వంటి వసతులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ముందస్తు చర్యలతో ఇబ్బందులు దూరంగత పుష్కరాల సమయంలో భక్తులు ఎదుర్కొన్న ట్రాఫిక్, పారిశుద్ధ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి పది నెలల ముందే పనులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. “దక్షిణ భారత కుంభమేళా”గా పిలవబడే ఈ మహా పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా ప్రణాళికాబద్ధంగా పనులను పూర్తి చేస్తామని స్థానిక యంత్రాంగం ధీమా వ్యక్తం చేసింది.

# నిరక్షరాస్యత రహిత గ్రామంగా సిద్ధూర్‌ను తీర్చిదిద్దాలి ఏపీఎం బి.రమేష్



**ముధోల్(భైంసా రూరల్), సెప్టెంబర్ 27(మన విశ్వం):** మహిళాభ్యున్నతి, అక్షరాస్యతే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ఉల్లాస్ – అమ్మకు అక్షం మాల’ విద్యా కార్యక్రమం నిర్మల్ జిల్లా భైంసా మండలం సిద్ధూర్ గ్రామ పంచాయతీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు ప్రత్యేకంగా ఉల్లాస్ పరీక్షలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐకేపీ ఏపీఎం బి.రమేష్ మాట్లాడుతూ.. సమాజ వికాసంలో మహిళల పాత్ర ఎనలేనిదని,ప్రతి ఒక్క మహిళా అక్షరజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. చదువు కోవా లనే పట్టుదల, తపన ఉంటే వయస్సుతో నిమిత్తం లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్ర భుత్వం కల్పిస్తున్న ఇటువంటి సువర్ణ అవకా శాలను సద్వినియోగం చేసుకుని సిద్ధూర్ గ్రామాన్ని వంద శాతం నిరక్ష రాస్యత రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు.ఈ పరీక్షా కేంద్రానికి గ్రామంలోని మహిళలు అత్యంత ఉత్సాహంతో భారీ సంఖ్యలో హాజరై తమ అక్షర ముద్రను వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్, ఉపసర్పంచ్ అవినాష్ ,సీసీ లక్ష్మణ్,వీఓఏరాములుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలోనే న్యాయస్థానం ఏర్పాటు చేయాలి



- ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి కాకులమర్రి లక్ష్మణ్‌బాబు


**ములుగు, సెప్టెంబర్ 27(మన విశ్వం):** ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఏటూరునాగారం మండల కేంద్రంలోనే న్యాయస్థానం ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 200 న్యాయస్థానాలను ప్రకటించిన నేపథ్యంలో ములుగు జిల్లాకు కేటాయించిన న్యాయస్థానాన్ని ఏటూరునాగారంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.కన్నాయిగూడెం, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలకు ఏటూరునాగారం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇక్కడ న్యాయస్థానం ఏర్పాటైతే ఏజెన్సీ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన భారం తగ్గుతుందన్నారు. ఈ విష యంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతీసుకోవాలని కోరారు.ఏటూరునాగారంలో న్యాయ స్థానం ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక న్యాయవాదులు లక్ష్మణ్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయసేవలు మరింత చేరువ కావడంతో పాటు స్థానిక న్యాయవాదులు తమ వృత్తిని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఏటూరునాగారం సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత మాట్లాడుతూ న్యాయవాదులు, ప్రజల ఆకాంక్ష మేరకు మండల కేంద్రంలో న్యాయస్థానం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులతో పాటు బీఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కర్ర రవీందర్, తాడూరి చిన్ని కృష్ణ, రఘు, సుబ్బుల సమ్మయ్య,పూజారికిషోర్, కొండాయి చిన్ని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ పరీక్షలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలినిర్మల్ డీఈఓ



**ముధోల్(నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 27(మన విశ్వం):** ఓపెన్ పరీక్షల ద్వారా ప్రతి ఒక్కరూ తమ చదువును కొనసాగించి,ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) భోజన్న పిలుపునిచ్చారు. ఉల్లాస్ నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎల్ఎన్ఏ (ఖీాచీూ) పరీక్షలను అధికారులు విజయవంతంగా నిర్వహించారు.వయోజన విద్యాశాఖ,మెప్మా, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షలకు మహిళలు, వయోజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ.. చదువుకోవాలనే ఆసక్తి ఉండి వివిధ కారణాల వల్ల మధ్యలోనే విద్యాభ్యాసం ఆపేసిన వారికి ఓపెన్ పరీక్షలు ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం అరుణ,టీఎంసీ సావిత్రి, హెచ్ఎం షాహిదా పర్వీన్, విద్యాశాఖ సిబ్బంది మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27(మనవిశ్వం):** బెల్లంపల్లి పట్టణంలోని 28వ వార్డు బీఆర్ఎస్ నాయకులు కామెరా అరుణ్‌కు ఇటీవల కాలికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.అరుణ్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన దుర్గం చిన్నయ్య, అరుణ్ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మునుపటిలా ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ సంగి అంజలి



**టేకుమట్ల,సెప్టెంబర్ 27 (మన విశ్వం)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగి అంజలి ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగీ అంజలి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు,సేవలు ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందాలనే లక్ష్యంతో స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బిక్కినేని కిషన్ రావు–లక్ష్మి,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగీ రవి, వార్డు సభ్యులు గుండెబోయిన కవిత,నిమ్మల బుచ్చమ్మ, మోరే స్వరూప,బండారి వినోద్,గస్కంటి సంధ్య, చెన్నూరి సునీల్,సంగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కొమరం భీం, సెప్టెంబర్ 27 (మన విశ్వం):** పెంచికల్పేట్ మండల కేంద్రంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడె లక్ష్మికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ “ 36000 చెక్కును ఈరోజు బిజెపి మండల అధ్యక్షులుకుడే రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆ స్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూరైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని గౌరవ శ్రీ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు ఈ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**టేకుమట్ల.సెప్టెంబర్ 27 (మన విశ్వం):** టేకుమట్ల మండలంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. టేకుమట్ల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్ వాళ్ళ తల్లి ఈశ్వరమ్మ మృతి చెందగా ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని అందించారు. అదే గ్రామానికి చెందిన తిప్పనవేణి భద్రమ్మ, దుబ్యాలలో దుగ్యాల జలపతి రావు, ఎంపేడులో బోల్లీ పెద్ద రాజయ్య, రామకృష్ణాపూర్‌లో నాంపల్లి పోశాలు, లద్దునూరి సమ్మక్క కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, పార్టీ తరఫున అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణా రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, కో టగి రి సతీష్, ఆయాగ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూరులో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**బెజ్జూరు, సెప్టెంబర్ 27(మన విశ్వం):** తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం బెజ్జూరు మండల కేంద్రంలో పద్మశాలి సేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలి సేవాసంఘం అధ్యక్షుడు సామల తిరుపతి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ 1915 సెప్టెంబర్ 27న ప్రస్తుత కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో జన్మించారని తెలిపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు సేవలందించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కను కుట్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు కనుకుట్ల శ్రీ నివాస్, పరుస గణేష్, పర్స రమేష్, అవధూత ఓం ప్రకాష్, భోగ విలాస్, శ్రీరామ భాస్కర్‌తో పాటు జిల్లాల సుధాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, పేదం విట్టయ్య, బెణికి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27(మనవిశ్వం):** సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమ్మరాజుల శ్రీదేవి డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న సీసీసీ కార్నర్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.55 వేలకోట్ల బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించా లని డిమాండ్ చేశారు. సంస్థ ఆర్థికంగా బలో పేతం కావడంతో పాటు కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించి, అందులో 40 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, కార్మికులకు రెండు గుంటల స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణానికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే కార్మికుల భద్రత కోసం నాణ్యమైన పనిముట్లు, హెల్మెట్లు, సేఫ్టీ షూస్ తదితర పరికరాలను సకాలంలో అందించాలని, డిస్మిస్ అయిన కార్మికుల కేసులను నిబంధనలకు అనుగుణంగా పునఃపరిశీలించి అర్హులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న జరిగే ధర్నాకు రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఈ కా ర్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మద్దెర్ల శ్రీని వాస్, దూది ప్రకాష్, జిల్లా నాయకురాలు నల్లు ల సంగీత, పట్టణ నాయకులు గాండ్ల మహేష్, పుల్లూరి రాము, గంధం అనిల్, అల్లకటి మహే ష్, యువ మోర్చా అధ్యక్షులు తోటపల్లి ఓం సా యి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇప్ప స్వామి, మై నార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ గౌస్ బాబా, ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు సంతోష్ తదితరు లు పాల్గొన్నారు.

## ఈ-కామర్స్ సంస్థలకు షాక్

- పది లక్షల రూపాయల జరిమానా విధించిన సీసీపీఏ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ(సీసీపీఏ) గట్టి షాకిచ్చింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జియో మార్ట్ సంస్థలపై భారీ జరిమానాలు విధించింది. నమోదుకాని క్రిమి సంహారక మందులను విక్రయించినందుకుగాను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లపై రూ.10 లక్షల చొప్పున జరిమానా విధించిన సీసీపీఏ.. జియోమార్ట్‌పై రూ.5 లక్షల చొప్పున విధించింది. ఆయా సంస్థలు సైక్లోసినోన్ హెర్బిసైడ్ అనే నమోదుకాని వ్యవసాయ రసాయన ఉత్పత్తిని విక్రయించడంతోపాటు ప్రచారం చేసినందుకుగాను ఈ జరిమానా విధించినట్టు సీసీపీఏ పేర్కొన్నది. వెంటనే ఈ మూడు సంస్థలు ఆ ఉత్పత్తి అమ్మకాలు, ప్రచారాన్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఈ ఉత్పత్తిలో క్రియా శీలక పదార్థం రసాయన నామాన్ని లేదా దాని కూర్పును వెల్లడించకుండానే విక్రయిస్తున్నట్టు గుర్తించింది.

## ఆరోపణలకు ఆధారాలు చూపించాలి లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (మన విశ్వం):** బెల్లంపల్లి 6వ వార్డు కౌన్సిలర్ రజిత తనపై, తన భర్తపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆరోపణలకు ఆధారాలు చూపించాలని ఇప్పటికే సమయం ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు చూపలేదని పేర్కొన్నారు. 6వ వార్డు ఆర్పీకి సంబంధించిన వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ విషయం పూర్తిగా మెప్మా విభాగానికి సంబంధించినదని తెలిపారు. సదరు ఆర్పీ వ్యవహారంపై అధికారులు గత కొన్ని నెలలుగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. తమకు సంబంధం ఉన్నట్లు ఆధారాలు ఉంటే నిరూపించాలని కోరారు. అలాగే కౌన్సిలర్ రజితను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తన భర్త ఒత్తిడి చేశారని, బెదిరించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. ఆ ఆరోపణ లకు సంబంధించిన ఆధారాలను చూపిస్తే ఎలా ంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కౌన్సిలర్ రజితకు మరో రోజు సమయం ఇస్తున్నామని, ఈ లోగా చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## ఆరుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







- వంద మంది చిన్నారులకు ఉచిత మందుల పంపిణీ

**ముధోల్ (భైంసా), సెప్టెంబరు 27(మన విశ్వం):** ఐక్యత సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక భైంసా కాలనీలోని ఎస్సీ హాస్టల్‌లో చిన్నారుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భైంసాలోని ప్రముఖ ఆరుష్ పిల్లల హాస్పిటల్ నిపుణులు డాక్టర్ నరేష్ బందేల విచ్చేసి, హాస్టల్‌లోని చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, తగిన వైద్య సలహాలు మరియు సూచనలు అందించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పైగా చిన్నారులకు ఉచితంగా వైద్య సేవలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవా భావంతో వైద్య సేవలు అందించిన డాక్టర్ నరేష్ బందేల గారి మానవతా దృక్పథాన్ని, సేవా తత్పరతను ఐక్యత సేవ సమితి సభ్యులు అభినందించారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో కాలనీకి చెందిన పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమ విజయవంతానికి సహకరించారు. కాగా, ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని సహకరించిన గల్లీ కౌన్సిలర్ చింతపండు మహేష్ గారికి సమితి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## షుగర్ లెవల్స్ తగ్గేందుకు వ్యాయామాలు అవసరం లేదు



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి ప్రతిరోజూ కఠినమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సమయం వ్యాయామశాలలో గడపకుండా, ఇంట్లోనే సులభంగా చేయగలిగే కొన్ని శారీరక కదలికలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా భోజనం తర్వాత కొద్దిసేపు కదలడం వల్ల కండరాలు చురుకుగా మారి, శరీరం గ్లూకోజ్‌ను శక్తిగా వినియోగించుకోవడానికి సహాయపడుతుంది. దీంతో భోజనం తర్వాత రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా కొంత వరకు నియంత్రించుకోవచ్చు. రక్తంలో చక్కెరను నిర్వహించుకోవడానికి కాలి కండరాలకు సంబంధించిన వ్యాయామాలు, స్క్వాట్స్, నడక వంటి సులభమైన వ్యాయామాలు ఉపయోగపడతాయి. కాలి మడమల వ్యాయామం.. వీటిలో మొదటిది నిల్చొని లేదా కూర్చొని చేసే కాలి మడమల వ్యాయామం. ఇందులో పాదాలను నేల పై ఉంచి, మడమలను పైకి లేపి తిరిగి కిందకు దించాలి. ఈ కదలిక వల్ల కాలి వెనుక భాగంలోని సోలియస్ కండరం పనిచేస్తుంది. ఈ కండరం గ్లూకోజ్‌ను వినియోగించుకోవడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాయామం చాలా సులభంగా ఉండడంతో ఇంట్లో ఉన్నప్పుడు లేదా కూర్చున్న సమయంలో కూడా చేయవచ్చు. క్రమం తప్పకుండా కండరాలను పనిచేయించడం వల్ల భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరుగుదలను కొంతవరకు తగ్గించుకోవడానికి సహాయపడుతుంది. ఎయిర్ స్క్వాట్స్. రెండోది ఎయిర్ స్క్వాట్స్. వీటిని ఎలాంటి పరికరాలు లేకుండానే చేయవచ్చు. ముందుగా కాళ్లను కొద్దిగా దూరంగా ఉంచి నిలబడాలి. అనంతరం కుర్చీలో కూర్చున్నట్లుగా మోకాళ్లను వంచి శరీరాన్ని కిందకు దించి, తిరిగి పైకి రావాలి. ఈ కదలికలో ముఖ్యంగా తొడలు, కాళ్ల కండరాలు పనిచేస్తాయి. కండరాల కదలిక పెరగడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను వినియోగించుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా స్క్వాట్స్ దిగువ శరీర కండరాలను బలోపేతం చేయడంలో కూడా ఉపయోగపడతాయి. అందువల్ల వీటిని రోజువారీ వ్యాయామంలో సులభంగా చేర్చుకోవచ్చు. వాకింగ్. మూడోది భోజనం తర్వాత నడక. ఇందు కోసం ఎక్కువసేపు లేదా వేగంగా నడవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత కొద్దిసేపు తేలికగా నడిచినా కండరాలు చురుకుగా మారి, శరీరం గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా భోజనం తర్వాత నడక రక్తంలో ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో పయోగపడే జీవనశైలి చర్యల్లో ఒకటిగా ఉంది. కాలి మడమల వ్యాయామం, ఎయిర్ స్క్వాట్స్, భోజనంతర్వాతనడకవంటి సులభమైన కదలికలను రోజువారీ అలవాట్లలో భాగం చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

## సింగరేణిలో ఉద్యోగులు 39 వేలే

- తగ్గుతున్న రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య
- మూడేండ్ల క్రితం వరకు 41వేలు
- కొత్త గనుల నేపథ్యంలో ఉద్యోగుల అవసరం
- ఇప్పటి నుంచే భర్తీ చేయాలని డిమాండ్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27** సింగరేణి సంస్థలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతున్నది. ఒకవైపు ఏటా రిటైర్మెంట్లతో సిబ్బంది సంఖ్య పడిపోతుండగా.. మరోవైపు కొత్త నియామకాలు ఆశించిన స్థాయిలో జరుగడం లేదు. 2023-24లో 41,837 మంది ఉద్యోగులు సింగరేణిలో ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 39,724కు పడిపోయింది. మూడేండ్ల వ్య వధిలోనే 2,113 మంది తగ్గారు. సంస్థలో ప్రస్తుతం రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య 37,478 ఉండగా ఎగ్జిక్యూటివ్ క్యాటగిరీలో 2,246 చొప్పున మొత్తంగా 39,724 మంది పనిచేస్తున్నారు. మేనేజ్‌మెంట్ సలహాలు పొందండిఇక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో మరో 27,345 మంది చేస్తున్నారు. ఉద్యోగాల భర్తీ పేరిట గొప్పలు చెప్తున్న కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేండ్ల కాలంలో భర్తీ చేసిన ఉద్యోగాలు 3,200 మాత్రమే. డిపెండెంట్ ఉద్యోగాల కోసం మరో 400 మంది వరకు వేచిచూస్తున్నారు. మెడికల్ అన్‌ఫిట్ కేసులను తేల్చడం లేదు. ప్రస్తుతం సింగరేణి మూడు కొత్త గనులను చేపట్టనున్నది. ఒడిశాలోని నైనీ కోల్‌బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యింది. తాడిచెర్ల -2 కోల్ బ్లాక్, సంస్థ ఇటీవలే దక్కిం చుకున్నది. సంస్థవిస్తరణ నేపథ్యంలో ఉద్యోగుల అవసరం పెరుగుతున్నది. అయినా కొత్త నియామకాలపై అటు సంస్థ, ఇటుసర్కార్ దృష్టి పెట్టడం లేదు లోహాల ధరలు పోల్చండిమానవ వనరుల పెంపునకు ముందస్తు అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగుల సంఖ్య తగ్గుతుండటంపై సింగరేణికి చెందిన ఓ అధికారి స్పందిస్తూ గనులసంఖ్య తగ్గు తుండ టంతోనే కార్మికుల సంఖ్య తగ్గుతున్నట్టు పేర్కొ న్నారు. గతంలో 56 గను లుండగా ప్రస్తుతం 38కి పడిపోయిందని, కొత్త కోల్‌బ్లాక్‌లకు అను మతులొచ్చినా.. బొగ్గుఉత్పత్తిచేసేందుకు నాలుగేండ్ల వరకు పడుతుందని తెలిపారు. ఉమ్మడి ప్రభుత్వాలు సింగరేణిలో ఉద్యోగాల భర్తీని పక్కనపెట్టాయి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థలను పెద్దఎత్తున పోషించాయి. తెలంగాణ రాకపూర్వం పదేండ్లలో భర్తీచేసిన ఉద్యోగాలు కేవలం 6,4 53 మాత్రమే. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలో 19,463 ఉద్యోగాలను భర్తీ చేశారు. అంటే ఉమ్మడిరాష్ట్ర ప్రభుత్వాలతో పోల్చితే మూడు రెట్లు అధి కంగా కేసీఆర్ సర్కార్ ఉద్యోగాలను భర్తీ చేసింది. కారుణ్య నియా మకాల కింద 15, 256 మంది వారసులకు ఉద్యోగాలు దక్కా యి. ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ల ద్వారా 4,207 మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చారు. ఇంటర్నల్ అభ్యర్థులకు ఉద్యో గోన్నతులు కల్పించడం ద్వారా 3,490 మందికి ఉద్యోగాలు దక్కాయి. 11,685 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ చేసింది. 2015-16 కాలంలో సింగరేణిలో 58,491 మంది ఉద్యోగులు పనిచేసేవారు. కేసీఆర్ హయాంలో ఉద్యోగాలభర్తీ చేపట్టకపోతే సింగరేణిలోమొత్తం ఉద్యోగలు పడిపోయేది.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు



**జగిత్యాల :** బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్రమ్ తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 28, 29, 30 లల్లో చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతిస్తున్నట్లు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. బ్యాంకు ఉద్యోగులు చాలాకాలంగా వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత బ్యాంకింగ్ రంగంలో పని గంటలు విపరీతంగా పెరగడం, మితిమీరిన పనిభారం, నిరంతర లక్ష్యాల ఒత్తిడి కారణంగా ఉద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులఆరోగ్యం, కుటుంబజీవితం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఐదురోజుల పనివిధానాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే జీవో రూపంలో అమలుచేయాలని డిమాండ్‌చేశారు.

ఈసమావేశంలో ఏఐటీయూసీజిల్లాఅధ్యక్షుడు ఎసమేనిగణేష్, సుతారిరాములు, వెన్నమహేష్, ఉస్మాన్, కిం ణ్‌సాయిశ్వ, సతీష్, శారదాతోపాటు పాల్గొన్నారు.

## యమహా నయా బైక్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** యమహా మోటర్స్ మళ్లీ స్పోర్ట్స్ బైకుల సెగ్మెంట్‌లోకి అడు గుపెట్టబోతున్నది. దేశీయంగా స్పోర్ట్స్ బైకులకు పెరుగుతున్న గిరాకీని దృష్టిలో పెట్టుకుని సంస్థ 250 సీసీ నుంచి 1000 సీసీ సామర్థ్యంతో కూడిన బైకులను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్టు యమహా ఇండియా చైర్మన్ హాజిమే ఓటా తెలిపారు. ఇటీవల దేశీయ మార్కెట్లోకి 200 సీసీ ఇంజిన్ కలిగిన ఆర్2 మాడల్‌ను విడుదల చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో తనెరా 700, ఎక్స్‌ఎస్‌ఆర్900, ఎంటీ-07, ఎంటీ-09, ఆర్3, ఆర్7, ఆర్9 మాడళ్లను తీసుకొచ్చిన సంస్థ.. భవిష్యత్తులో వీటిని భారత మార్కెట్లో విడుదల చేయాలనుకుంటున్నట్టుఆయనచెప్పారు. ఆటో మొబైల్ నివేదికలను విశ్లేషించండివీటిలో గతేడాది జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఆర్7, తనెరా 700 మాడళ్లను ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఇటీవల దేశీయ మార్కెట్లోకి 200 సీసీ ఇంజిన్ కలిగిన ఆర్2 మాడల్‌నువిడుదలచేసింది. అంతర్జాతీయ మార్కెట్లో తనెరా 700, ఎక్స్‌ఎస్‌ఆర్900, ఎంటీ-07, ఎంటీ-09, ఆర్3, ఆర్7, ఆర్9 మాడళ్లను తీసుకొచ్చిన సంస్థ.. భవిష్యత్తులో వీటిని భారత మార్కెట్లోవిడుదలచేయాలనుకుంటున్నట్టు తనెరా700మాడల్‌ను రాయల్‌ఎన్‌ఫీల్డ్ హిమాలయ 750కి పోటీగా సంస్థ ఈ బైకును తీసుకొస్తున్నది. అడ్వాన్స్‌డ్ ఫీచర్‌తో తీర్చిదిద్దిన ఈ బైకు లీన్-సెన్సిటివ్ ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, కంట్రోల్ సిస్టమ్, వైసీసీ-టీ ఎలక్ట్రానిక్ వంటి సిలిండర్ ఇంజిన్‌తో తయారు చేసింది.

# స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

- పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది
- గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు
- స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి.



**సూర్యాపేట జిల్లా సెప్టెంబర్:27 :** పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారు దల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివా రం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.


హుజూర్నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,2 58, పాలకీడుమండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపు నిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ, రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడానికి ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85% మంది జనాభాకు కడుపునిం డా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృ ప్తినిచ్చిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్నగర్ లో అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి రెండు మన జిల్లా నుండి ప్రారంభించుకోవటం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో , పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతంచిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, తహసిల్దార్ సైదులు, వాజిద్,స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం.



**శంకరంపేట :** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అభివృద్ధి కార్యక్ర మాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు కిష్టా పూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో మంజూరైన మహిళా సమైక్య భవనాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యు లు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ భవనం ద్వారా మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామంలోని ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ ప్రజల భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను కిష్టాపూర్ గ్రామానికి చెందిన రేషన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కిష్టాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ అంటే ఏమిటి తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు..



రోబోటిక్ సర్జరీ అనగానే చాలామందికి వైద్యుడి అవసరం లేకుండా ఒక యంత్రం స్వయంగా శస్త్రచికిత్స చేస్తుందనే ఆలోచన మనలో చాలా మందికి ఉంది. అయితే వాస్తవానికి రోబోట్ రోగికి స్వయంగా శస్త్రచికిత్స చేయదు. ఆధునిక ఆసుపత్రుల్లో ఉపయోగించే సర్జికల్ రోబోట్ అత్యాధునిక వైద్య పరికరం మాత్రమే. శస్త్రచికిత్సకు సంబంధించిన ప్రతి నిర్ణయాన్ని వైద్యుడే తీసుకుంటారు. వైద్యుడు రోగి ఉన్న గదిలోనే కొంత దూరంలో ఉన్న కంప్యూటర్ వద్ద కూర్చొని, శరీరంలోని భాగాలను పెద్దగా, త్రీడీ రూపంలో చూపించే తెరను చూస్తూ ప్రత్యేక నియంత్రణ పరికరాల సహాయంతో రోబోటిక్ పరికరాలను కదిలిస్తారు. వైద్యుడి చేతి కదలికలను రోబోట్ అత్యంత సూక్ష్మమైన కదలికలుగా మార్చి శస్త్రచికిత్సకు సహాయపడుతుంది. సహజంగా చేతుల్లో ఉండే స్వల్ప వణుకును కూడా ఈ వ్యవస్థ తగ్గిస్తుంది.

చిన్న కోతలతో చికిత్స..రోబోటిక్ సర్జరీలో ఉపయోగించే పరికరాలు చాలా చిన్నవిగా ఉండడంతో పాటు, మనిషి చేతి మణికట్టు సాధారణంగా చేరుకోలేని కొన్ని క్లిష్టమైన ప్రాంతాల్లోనూ పనిచేస్తాయి. దీని వల్ల రోగికి పెద్ద కోతలకు బదులుగా చిన్న కోతలతో శస్త్రచికిత్స చేసే అవకాశం ఉంటుంది. తద్వారా శరీరానికి కలిగే గాయం, రక్తస్రావం, శస్త్రచికిత్స అనంతరం ఇన్ఫెక్షన్ ముప్పు తగ్గే అవకాశం ఉంటుంది. కోలుకునే సమయం కూడా తక్కువగా ఉంటుందని ఈ విధానం గురించి చెబుతున్నారు. కొంతమంది రోగులు శస్త్రచికిత్స జరిగిన మరుసటి రోజే నడవడం ప్రారంభించి, తక్కువ సమయంలోనే ఇంటికి వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే ప్రతి రోగి పరిస్థితి, శస్త్రచికిత్స రకం ఆధారంగా ఫలితాలు మారుతాయి. వైద్యుడి అనుభవం ముఖ్యం..

శస్త్రచికిత్స గదిలో రోబోట్ ఉండడం వల్లే శస్త్రచికిత్స విజయవంతమవుతుందని భావించకూడదు. వైద్యుడి అనుభవం, ప్రత్యేక శిక్షణ, ఆసుపత్రిలోని వైద్య సదుపాయాల నాణ్యత వంటి అంశాలు ఇప్పటికీ కీలకమైనవే. రోబోటిక్ వ్యవస్థను ఉపయోగించే వైద్యులు వాటిపై ప్రత్యేక శిక్షణ పొందిన తర్వాతే రోగులపై శస్త్రచికిత్సలు చేస్తారు. ఈ సాంకేతికత ఒక వైద్యుడి స్థానాన్ని భర్తీ చేయడానికి కాకుండా, వైద్యుడు మరింత కచ్చితత్వంతో శస్త్రచికిత్స చేయడానికి సహాయపడే సాధనంగా పనిచేస్తుంది. అందుబాటులో చికిత్సలు.. గతంలో రోబోటిక్ సర్జరీ చాలా ఖరీదైన సాంకేతికతగా ఉండడంతో ప్రధానంగా పెద్ద నగరాల్లోని కొన్ని ఆసుపత్రులకు మాత్రమే పరిమితమై ఉండేది. విదేశాల నుంచి యంత్రాలను దిగుమతి చేసుకోవాల్సి రావడం వల్ల ఖర్చు కూడా ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం భారత్లోనే ఇంజినీర్లు, సాఫ్ట్వేర్ నిపుణులు, వైద్యులు కలిసి స్థానిక అవసరాలకు అనుగుణంగా రోబోటిక్ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నారు. దేశీయంగా తయారయ్యే సాంకేతికతతో ఖర్చులు తగ్గి, మరింత మందికి ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. కోతలతో చికిత్స..రోబోటిక్ సర్జరీలో ఉపయోగించే పరికరాలు చాలా చిన్నవిగా ఉండడంతో పాటు, మనిషి చేతి మణికట్టు సాధారణంగా చేరుకోలేని కొన్ని క్లిష్టమైన ప్రాంతాల్లోనూ పనిచేస్తాయి. శస్త్రచికిత్సలు చేస్తారు. శస్త్రచికిత్సలు చేస్తారు. దీని వల్ల రోగికి పెద్ద కోతలకు బదులుగా చిన్న కోతలతో శస్త్రచి కిత్స చేసే అవకాశం ఉంటుంది. అలాగే వేగవం తమైన ఇంటర్నెట్ సదుపాయాల ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్న రోగులకు రోబోటిక్ సర్జరీ అందించే అవకాశాలు కూడా పెరుగుతు న్నాయి. భారత్కు చెందిన ఒక సర్జికల్ రోబోట్ సంస్థ ఇప్పటికే 190కి పైగా టెలిసర్జరీలను, ఖండాంతర టెలిసర్జరీలను కూడా విజయవ ంతంగా నిర్వహించింది. భవిష్యత్తులో వైద్య నిపుణులు, సాంకేతికత కలిసి పనిచేయడం ద్వారా అధునాతన వైద్యం మరింత విస్తృతంగా అందుబాటులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి.




**శంకరంపేట:** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని అందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండల పరిధిలో గల రాపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డులను నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం 2026 ఆగస్టు 15న సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల రాష్ట్రవ్యాప్త పంపిణీని ప్రారంభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాపర్తి గ్రామం తమకు ఎంతో అభిమానమైన గ్రామమని అన్నారు. గతంలో తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి ఉన్న సమయంలో కూడా రాపర్తి గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూడా రాపర్తి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక సమాచారం పేర్కొంటోంది. కల్హేర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద రాపర్తి గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గ్రామ అభివృద్ధికి ఇది మరింత ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. రాపర్తి గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలు సమస్యలను తన వద్దకు తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న వివిధ ప్రభుత్వ ప్రయోజనాలు, నారాయణఖేడ్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండలనికి సంబంధించిన సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రేషన్ లబ్ధిదారులు,గ్రామ పెద్దలు, శ్రీమహిళలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులను సం రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**శంకరంపేట :** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సహజ వనరులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు కల్హేర్ మండల పరిధిలోని మీర్ఖాన్పేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిసు_్తన్న స్మార్ట్ రేషన్ కార్డులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో నీటిని, విద్యుత్ను ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సహజ వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవసరమైన స్థాయిలో విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు జరగకపోవడంతో పలు ప్రాంతాల్లో లో-వోల్టేజ్, విద్యుత్ అంతరాయ సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కొత్త విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.అనంతరం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార భద్రత మరింత సులభతరం అవుతుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్హేర్ మండలనికి సంబంధించిన సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ లెవల్స్ తగ్గేందుకు కఠిన వ్యాయామాలు అవసరం లేదు ఇవి చాలు




రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి ప్రతిరోజూ కఠినమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సమయం వ్యాయామశాలలో గడపకుండా, ఇంట్లోనే సులభంగా చేయగలిగే కొన్ని శారీరక కదలికలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా భోజనం తర్వాత కొద్దిసేపు కదలడం వల్ల కండరాలు చురుకుగా మారి, శరీరం గ్లూకోజ్ను శక్తిగా వినియోగించుకోవడానికి సహాయపడుతుంది. దీంతో భోజనం తర్వాత రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా కొంతవరకు నియంత్రించుకోవచ్చు. రక్తంలో చక్కెరను నిర్వహించుకోవడానికి కాలి కండరాలకు సంబంధించిన వ్యాయామాలు, స్క్వాట్స్, నడక వంటి సులభమైన వ్యాయామాలు ఉపయోగపడతాయి.కాలి మడమల వ్యాయామం..వీటిలో మొదటిది నిల్చొని లేదా కూర్చొని చేసే కాలి మడమల వ్యాయామం. ఇందులో పాదాలను నేలపై ఉంచి, మడమలను పైకి లేపి తిరిగి కిందకు దించాలి. ఈ కదలిక వల్ల కాలి వెనుక భాగంలోని సోలియస్ కండరం పనిచేస్తుంది. ఈ కండరం గ్లూకోజ్ను వినియోగించుకోవడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాయామం చాలా సులభంగా ఉండడంతో ఇంట్లో ఉన్నప్పుడు లేదా కూర్చున్న సమయంలో కూడా చేయవచ్చు. క్రమం తప్పకుండా కండరాలను పనిచేయించడం వల్ల భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరుగుదలను కొంతవరకు తగ్గించుకోవడానికి సహాయపడుతుంది.

ఎయిర్ స్క్వాట్స్.. రెండోది ఎయిర్ స్క్వాట్స్. వీటిని ఎలాంటి పరికరాలు లేకుండానే చేయవచ్చు. ముందుగా కాళ్లను కొద్దిగా దూరంగా ఉంచి నిలబడాలి. అనంతరం కుర్చీలో కూర్చున్నట్లుగా మోకాళ్లను వంచి శరీరాన్ని కిందకు దించి, తిరిగి పైకి రావాలి. ఈ కదలికలో ముఖ్యంగా తొడలు, కాళ్ల కండరాలు పనిచేస్తాయి. కండరాల కదలిక పెరగడం వల్ల శరీరం గ్లూకోజ్ను వినియోగించుకోవడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా స్క్వాట్స్ దిగువ శరీర కండరాలను బలోపేతం చేయడంలో కూడా ఉపయోగపడతాయి. అందువల్ల వీటిని రోజువారీ వ్యాయామంలో సులభంగా చేర్చుకోవచ్చు. మూడోది భోజనం తర్వాత నడక. ఇందుకోసం ఎక్కువసేపు లేదా వేగంగా నడవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత కొద్దిసేపు తేలికగా నడిచినా కండరాలు చురుకుగా మారి, శరీరం గ్లూకోజ్ను శక్తిగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా భోజనం తర్వాత నడక రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో ఉపయోగపడే జీవనశైలి చర్యల్లో ఒకటిగా ఉంది.కాలి మడమల వ్యాయామం, ఎయిర్ స్క్వాట్స్, భోజనం తర్వాత నడక వంటి సులభమైన కదలికలను రోజువారీ అలవాట్లలో భాగం చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.కాలి మడమల వ్యాయామం, ఎయిర్ స్క్వాట్స్, భోజనం తర్వాత నడక వంటి సులభమైన కదలికలను రోజువారీ అలవాట్లలో భాగం చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. కాలి మడమల వ్యాయామం, ఎయిర్ స్క్వాట్స్, భోజనం తర్వాత నడక వంటి సులభమైన కదలికలను రోజువారీ అలవాట్లలో భాగం చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.కాలి మడమల వ్యాయామం, ఎయిర్ స్క్వాట్స్, చెబుతున్నారు.

# అన్నీ ఇచ్చినా ఆబ్సెంట్ జాబితాలోకి - అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చారు. బీఎల్‌వోలు ఆ ఎన్యూమరేషన్ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే వారి పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రచురించాలి.ఆపై అనామలీస్, 2002-సర్ మ్యాపింగ్‌లో తేడాలుంటే వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే ఆ ఎన్యూమరేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నట్లు లెక్క. అయితే, చిరునామా దొరకలేదన్న కారణంతో ఈ నలుగురి పేర్లను ఏఎస్‌డీడీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్) జాబితాలో చేర్చారు. ఈ తరహాలోనే ఈ పోలింగ్ బూత్ పరిధిలో 598 మంది ఓటర్లకు ఇదే పరిస్థితి ఎదురైంది.సమస్య ఏమిటని ప్రశ్నిస్తేఈ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. తెలంగాణలో 'సర్' తప్పిదాల పరంపరలో ఇదొకటి. ఎన్యూమరేషన్? పత్రాలను సమర్పించిన ఓటర్లనూ ఏఎస్?డీడీ జాబితాలో ఉంచి ముసాయిదా జాబితాలో ప్రచురించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,64,87,213 ఎన్యూమరేషన్ పత్రాలకు డిజిటలైజేషన్



చేశారు.ఓటర్లు సమర్పించిన పత్రాల్లో అనుమానాలున్న 92.87 లక్షల మంది ఓటర్లకు నోటీసులు అందించారు. అన్‌కలెక్టబల్ విభాగం కింద శాశ్వతంగా చిరునామా మారడం, చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) కింద మరో 73.39 లక్షల మంది ఓటర్లను తొలగించారు.బీఎలవోలు అప్‌లోడ్‌చేయలేదని విమర్శలుఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, బీఎల్‌వోలు అనేక ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను అందించలేదని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. వివిధ ప్రాంతాల్లో ఓటర్లు పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. అయినా బీఎల్‌వోలు వాటిని అప్‌లోడ్ చేయలేదని విమర్శలొస్తున్నాయి. ఏఎస్‌డీడీ జాబితాపై మరోసారి విచారణ చేపట్టాలని రాజకీయ పార్టీలు చీఫ్ ఎలక్టోరల్ అధికారికి వినతి పత్రాలు సమర్పించాయి. అయితే చివరి తేదీల్లో ఓటర్ల నుంచి వందల సంఖ్యలో ఎన్యూమరేషన్? పత్రాలు వచ్చాయి. దీంతో బీఎల్‌వోలు కొన్నింటిని మాత్రమే అప్‌లోడ్ చేసి మిగతావాటిని వదిలేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ సమస్య నెలకొంది.సక్రమంగా అమలు కావడం లేదునోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్?వోలు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారికి నోటీసులను అందించాలని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. అనేక ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లడం లేదు. వీరంతా దగ్గరలోని ఓ కమ్యూనిటీ భవనాల్లో కూర్చొని నోటీసులు తీసుకోవాలంటూ ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. దీంతో వీలైన వాళ్లు వెళ్తున్నారు. అవగాహన లేని వారు, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఊరుకుంటున్నారు.రాష్ట్రంలో మొత్తం 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. అయితే ఇంకా దాదాపుగా 10 లక్షల మందికి అవి అందలేదు. మరో 40 లక్షల మందికి ఇచ్చిన నోటీసుల గడువు ముగియడంతో వాటిని రద్దు చేసినట్లు సర్? గణాంకాలు చెబుతున్నాయి.

# భద్రాచలం వద్ద గోదావరి ఉధ్ధృతి.. పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక



**భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధ్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

# బొల్లారం ఆయుధాల చోరీ కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కేసులో నిందితుడు మల్లేష్‌ను విచారించిన పోలీసులు.. అతడి నుంచి పలు సంచలన విషయాలు రాబట్టారు. నాలుగు నెలల ముందే అతడు ఈ ఆయుధాల చోరీకి పథక రచన చేసినట్లు బొల్లారం పోలీసులు గుర్తించారు.ఆదివారం.. సెలవు దినం కాబట్టి ఆ రోజే ఆయుధాలను చోరీ చేయాలని అతడు ముందుగా ప్లాన్ వేశాడని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం రోజు గార్డ్ ఇన్‌చార్జ్‌లు, ఆర్మీ అధికారుల కదలికలు తక్కువగా ఉంటాయని అతడు గుర్తించి.. ఈ నిర్ణయం తీసుకున్నాడని వివరించారు. దీంతో ఆ రోజే ఆయుధాల చోరీకి అతడు స్కెచ్ వేశాడని చెప్పారు.అలాగే చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు విక్రయించాలని మల్లేష్ భావించాడని పోలీసులు పేర్కొన్నారు. అందుకోసం ఆయుధాలు కొనుగోలు చేసే వ్యక్తుల కోసం సోషల్ మీడియాలో అతడు తీవ్రంగా వెతికినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. తద్వారా వచ్చిన నగదుతో తన ఆర్థిక నష్టాలను పూడ్చుకోవాలని మల్లేష్ నిర్ణయించాడని అన్నారు. మూడేళ్ల పాటు సర్వీస్ ఉన్నప్పటికీ.. విధుల నుంచి తొలగించడంతో ఆర్మీ అధికారులపై మల్లేష్ కక్ష పెంచుకున్నాడని తెలిపారు.దీంతో మద్రాస్ బెటాలియన్ నుంచి ఆయుధాలు చోరీ చేయడం ద్వారా ఆ అధికారుల ప్రతిష్ఠ దెబ్బతీయాలని మల్లేష్ ఈ పథకం వేశాడని వివరించారు. దాదాపు 16 ఏళ్ల పాటు మద్రాస్ రెజిమెంట్‌లో మల్లేష్ విధులు నిర్వహించాడని పోలీసులు చెప్పారు.మద్రాస్ రెజిమెంట్‌లో సీసీటీవీ కెమెరాలు.. ఎప్పుడు ఆఫ్ చేస్తున్నారంటూ వారిని మల్లేష్ ఆరా తీసిన వారు వెల్లడించారు.

# 'ది ప్యారడైజ్' చూసిన కేటీఆర్.. 'ఆ డైలాగ్ చెప్పిందెవరో మీకు తెలుసుగా?'


**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలతో కలిసి 'ది ప్యారడైజ్' చూసిన కేటీఆర్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నటుడు నానిపై ప్రశంసల వర్షం కేసీఆర్‌ను పోలిన పాత్రధారి ప్రియదర్శికి ప్రత్యేక అభినందనలు సినిమాలోని ఓ డైలాగ్‌ను ప్రస్తావిస్తూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాని హీరోగా వచ్చిన 'ది ప్యారడైజ్' సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని సుదర్శన్ థియేటర్‌లో పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించిన ఆయన, సినిమాలోని ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌ను ప్రస్తావిస్తూ 'అదే ఎవరో మీకు తెలుసు' అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సినిమా చూసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు అభినందనలు తెలిపారు. అస్తిత్వం కోసం ఆరాటం, అణిచివేతపై పోరాటాన్ని సినిమాలో బలంగా చూపించారని ప్రశంసించారు. హీరో నాని తన మిత్రుడని, కథానాయకుడి పాత్రలో జీవించారని



కొనియాడారు. సందర్భం వచ్చినప్పుడు గడ్డిపోచలు కూడా గడ్డపారలుగా మారతాయనే సందేశం బాగుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్‌ను పోలిన పాత్రలో నటించిన ప్రియదర్శికి కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'చావు నోట్లో తల పెట్టయినా... మీకు గుర్తింపు తెస్తా!!' అనే డైలాగ్‌ను గుర్తుచేస్తూ.. 'ఆ డైలాగ్ చెప్పింది ఎవరో మీకు తెలుసు కదా' అని వ్యాఖ్యానించారు. నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' చిత్రం అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం నేపథ్యంలో రూపొందింది. సినిమాలో మాజీ సీఎం కేసీఆర్‌ను పోలిన పాత్ర ఉండటంతో విడుదలకు ముందే బీఆర్ఎస్ వర్గాల్లో, అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే.

# ఫేస్‌బుక్ పరిచయం.. ట్రేడింగ్ పేరుతో డాక్టర్‌కు రూ.14.61 కోట్ల టోకరా.

**హైదరాబాద్:** తెలంగాణ సైబర్ క్రైమ్ చరిత్రలో రికార్డు స్థాయి భారీ మోసం వెలుగు చూసింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళ మాటలు నమ్మిన ఓ 44 ఏళ్ల డాక్టర్ ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నాడు. అధిక లాభాల ఆశతో ఆన్‌లైన్ ట్రేడింగ్ మాయలో పడి విడతల వారీగా నగదు చెల్లించాడు. చివరికి మోస పోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన నగరంలో హాట్ టాపిక్‌గా మారింది.హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు చెందిన డాక్టర్‌కు కొన్నాళ్ల కిందట ఫేస్‌బుక్ ద్వారా ఓ మహిళ పరిచయమైంది. కొంతకాలం తర్వాత ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని వైద్యుడిని ఆమె నమ్మించింది. ఓ నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింకులను అతనికి పంపింది. అనంతరం ఆ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెడితే మంచి ఆదాయం




వస్తుందని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. తొలుత డాక్టర్‌తో చిన్న మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించారు. అనంతరం పెట్టుబడులపై లాభాలు వచ్చినట్లు వెబ్‌సైట్‌లో చూపిస్తూ మరింత మొత్తాన్ని పెట్టేలా ప్రోత్సహించారు. ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో డాక్టర్ విడతల వారీగా పెద్ద మొత్తంలో డబ్బును డిపాజిట్ చేశారు.ఈ విధంగా డాక్టర్ నుంచి సైబర్ కేటుగాళ్లు మొత్తం రూ.14.61 కోట్లు పెట్టుబడిగా పెట్టించారు. కొంతకాలం తర్వాత లాభాలను తీసుకునేందుకు వైద్యుడు ప్రయత్నించగా సమస్యలు ఎదురయ్యాయి. దీంతో మోసపోయినట్లు గుర్తించిన డాక్టర్.. వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఫేస్‌బుక్ పరిచయాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో నమ్మించడం, నకిలీ వెబ్‌సైట్ ద్వారా పెట్టుబడులు పెట్టించడం వంటి అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. రూ.14.61 కోట్లు భారీ మొత్తం కావడంతో తెలంగాణలోని సైబర్ మోసాల్లో ఇది అతి పెద్ద ఘటనగా నిలిచినట్లు తెలుస్తోంది.

# పోలీసోళ్లు మనుషులా.. పశువులా..? వినయ్ భాస్కర్‌పై దాడిపై మహిళల ఆగ్రహం



**వరంగల్ :** ఎంజీఎం హాస్పిటల్‌లోని పైకప్పు పెచ్చులు ఊడి గాయాలైన రోగుల పరిస్థితి తెలుసుకునేందుకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఎంజీఎం ఆసుపత్రిలో వెళ్లే క్రమంలో ఆయనను అడ్డుకున్న పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని తెలిసిందే. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వినయ్ భాస్కర్ కడుపులో తన్నారు. పోలీసులు కడుపులో తన్నారని, దాడిలో తన చేయి విరిగిందంటూ వినయ్ భాస్కర్ కంటతడి పెట్టుకున్నారు.కాగా ఈ ఘటనపై అక్కడే ఉన్న మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎం ఆసుపత్రి వద్ద వినయ్ భాస్కర్‌ను అడ్డుకొని దాడి చేసిన పోలీసుల తీరుపై మండిపడ్డారు. పోలీసులకేంది.. ఎందుకు ఆపాలి.. వాళ్లను ఎందుకు కొట్లాలి. పోలీసులు ఎందుకు ఆపాలి వాళ్లను.. మనుషులా.. దున్నపోతులా..? ఆయన మా న్యాయం మాకు చేస్తుండు.. పోలీసోళ్లు కొట్టుడు అవసరమా..? వీళ్లను తీసేయాలంటూ ఫైర్ అయ్యారు.ప్రవర్తనపై బీఆర్ఎస్ నేతలతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

# ఫాం పాండ్‌లపై రైతుల ఆసక్తి



**ఇల్లంతకుంట(కరీంనగర్):** చేనులో పడిన వర్షపు నీరు వృథాగా పోనివ్వకుండా అక్కడే నీటిని నిలువ చేసుకునేందుకు నిర్మిస్తున్న ఫాం పాండ్‌లపై రైతులు ఆసక్తి కనబర్చుతున్నారు. పంటల సాగుసమయంలో వర్షాలు సకాలంలో కురవకపోవడం, పంటవేసిన తర్వాత వర్షం పడకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులను అధిగమించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీబీజీరాంజీ పథకం క్రింద రైతులు ఫాంపాండ్‌లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది.రైతులు ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండానే ఉపాధిహామీ కూలీల ద్వారా దీన్ని నిర్మిస్తున్నారు. 8మీటర్ల పొడవు, 8మీటర్ల వెడల్పుతో 6ఫీట్ల లోతుతో వరదనీరు వచ్చే ప్రాంతలో కూలీలతో గుంత తవ్వడంతో పాటు ఇన్‌లెట్, అవుట్‌లెట్‌లను నిర్మిస్తారు. దీనికి ప్రభుత్వం ఉపాధిహామీ కూలీ లకు రూ. 50వేలు ఖర్చు చేస్తుంది. భూమికోతకు గురికాకుండా రాతి కట్టడం వల్ల నీరు ఎక్కువ రోజులు నిలువ ఉంటుంది.ఫాంపాండ్‌ల నిర్మాణాలలో రైతుల ఆసక్తుల మేరకు కొలతలను ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలోని ముస్కానిపేట, ఇల్లంతకుంట, జంగమరెడ్డిపల్లె, గాలిపెల్లి తదితర గ్రామాలలో ఇప్పటికే 24ఫాంపాండ్‌ల నిర్మాణాలు జరిగాయి. ఇవే కాకుండా అనంతగిరి, సిరికొండ గ్రామాల్లో కమ్యూనిటీ ఫాంపాండ్‌ల పనులు కొనసాగుతున్నాయి. వీటి నిర్మాణాల వల్ల రైతులకు ప్రయోజనాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు


# 20 ఏళ్లయినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:** తెలంగాణ అస్తిత్వం అంటే అమరవీరులు మాత్రమేనని, కేసీఆర్ కాదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. (ఆదివారం) సీఎల్పీ మీడియా సెంటర్ వేదికగా ఆయన బీఆర్ఎస్‌పై తీవ్రంగా మండిపడ్డారు. చావు నోట్లో కేసీఆర్ తలకాయ పెడితే తెలంగాణ వచ్చిందనేది అబద్ధమని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ ఎక్కడ తలకాయ పెట్టినా ఉపయోగం ఉండదని విమర్శించారు. తెలంగాణ అంటే తామే అన్న కల్వకుంట్ల కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాతాళానికి తొక్కాం న్నారు. అలాగే ఈ సెప్టెంబర్‌లోనే రేవంత్ అడుగు సిరిసిల్లలో పడబోతోందని తెలిపారు. బంధువులు, అనుచరులతో కేసీఆర్ నిర్మించుకుంటున్న సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ కేటీఆర్‌ను తీవ్రంగా విమర్శించారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తానని చెప్పి.. కేటీఆర్ తెలంగాణ ద్రోహిగా మారారని ధ్వజమెత్తారు. 'కేటీఆర్ మమ్మల్ని బెదిరిస్తావా..? ముందు నీ భవిష్యత్తు



చూసుకో. రెండేళ్లే కాదు ఇరవై ఏళ్ల తరువాత కూడా మీ పార్టీ అధికారంలోకి రాదు'అంటూ ఆయన ఫైరయ్యారు. బీఆర్ఎస్ నాయకులు అవినీతితో సంపాదించిన డబ్బుతో విష ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దళితుణ్ని సీఎం చేస్తానన్న కేసీఆర్.. గెలిచిన తరువాత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దళితులకు భూమి ఇవ్వకపోగా.. వారికి ఇందిరమ్మ ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నేతలు లాక్కున్నారని మండిపడ్డారు.అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ భూములు.. ఇలా వేటినీ వదలకుండా బీఆర్ఎస్ నాయకులు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. అలాంటి కోట్ల రూపాయల విలువ చేసే భూములను హైడ్రా విముక్తి చేసిందని చెప్పారు. భూములను ఆక్రమించుకున్న తెలంగాణ ద్రోహులను కేసీఆర్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన విమర్శించారు.

# ఐపీఎల్ ఫ్యాన్స్ కు బిగ్ సర్ప్రైజ్.. చెన్నై సూపర్ కింగ్స్ కొత్త హెడ్ కోచ్‌గా జహీర్ ఖాన్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఖాూ) చరిత్రలో భారీ పాపులారిటీ ఉన్న జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) మేనేజ్‌మెంట్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ 2027 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, భారత మాజీ పేస్ దిగ్గజం జహీర్ ఖాన్ (ఖ్రష్ట్రవవతీ ఖష్ట్రుఅ)ను తమ జట్టుకు కొత్త హెడ్ కోచ్(ఎఖుఎ జశ్ఖుఎష్ట్ర)గా నియమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. గత అనేక సంవత్సరాలుగా సీఎస్కే జట్టుకు కోచ్‌గా సేవలందించి, జట్టును ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలపడంలో కీలక పాత్ర పోషించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ (ఔవజూష్ట్రవఅ ఖీశ్రీవఎఅఅష్ట్ర) స్థానంలో జహీర్ ఖాన్ ఈ బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.దాదాపు 19 సంవత్సరాల పాటు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో విడదీయరాని బంధాన్ని కొనసాగించిన న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్, ఇటీవల తన పదవికి వీడ్కోలు పలికారు. గత సీజన్లలో జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేకపోవడం, అలాగే ఆయన ఇంగ్లాండ్ పురుషుల టెస్ట్ జట్టుకు హెచ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడానికి నిర్ణయించుకోవడంతో ఈ మార్పు జరిగిందని తెలుస్తోంది. ఫ్లెమింగ్ లాంటి దిగ్గజ కోచ్ తప్పుకోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన వ్యక్తి కోసం వెతికిన సీఎస్కే యాజమాన్యం, అంతర్జాతీయ క్రికెట్‌లో అపార అనుభవమున్న జహీర్ ఖాన్ వైపు మొగ్గు చూపింది.

2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న జహీర్ ఖాన్, గతంలో ఐపీఎల్‌లో వివిధ ఫ్రాంచైజీలకు మెంటార్‌గా, కోచింగ్ సిబ్బందిలో సభ్యుడిగా పనిచేసిన అపార అనుభవం కలిగి ఉన్నారు. ముఖ్యంగా ఎంఎస్ ధోనీ (మీూ ణష్ట్రశీఅఱ) కెప్టెన్సీలో జహీర్ అంతర్జాతీయ క్రికెట్ ఆడటం వల్ల, ధోనీతో ఆయనకు మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ కారణంగానే సీఎస్కే జట్టులో జహీర్ నియామకం వెనుక ధోనీ సిఫారసు కూడా ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, సీఎస్కే ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో జహీర్ ఖాన్ వ్యూహాలు జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడంలో ఎంతవరకు సఫలమవుతాయనేది ఆసక్తికరంగా మారింది.

గత కొన్ని సీజన్లుగా ఆశించిన స్థాయిలో

# హోమ్ లోన్ ఙం ప్రాపర్టీ లోన్.. మీకు ఏది బెస్ట్..? ఈ చిన్న తప్పులతో జేబుకు చిల్లే..!




మనిషి జీవితంలో ఆర్థిక భద్రతను నిర్మించుకోవడంలో స్థిరాస్తుల కొనుగోలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికో లేదా ఇప్పటికే ఉన్న ఆస్తుల విలువ ఆధారంగా తక్షణ అవసరాలకు డబ్బుల కోసం బ్యాంకులు ప్రధానంగా రెండు రకాల లోన్ సౌకర్యాలను అందిస్తున్నాయి. అవే హోమ్ లోన్, ప్రాపర్టీ లోన్. ఈ రెండింటి నిబంధనలు పూర్తిగా వేర్వేరు కాబట్టి మీ ప్రస్తుత అవసరానికి తగినదాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. హోమ్ లోన్ అనేది కొత్తగా ఒక ఇంటిని, ఫ్లాట్‌ను కొనడానికి లేదా సొంత స్థలంలో నూతన ఇళ్లు నిర్మించుకోవడానికి మాత్రమే బ్యాంకులు మంజూరు చేసే లోన్. దీనిని పొందడానికి దరఖాస్తుదారుడికి మెరుగైన క్రెడిట్ స్కోర్‌తో పాటు లోన్ సకాలంలో చెల్లించగల స్థిరమైన ఆదాయం ఉండటం తప్పనిసరి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ కారణంగా హోమ్ లోన్లకు వడ్డీ రేట్లు తక్కువగా ఉండటంతో పాటు 20 నుంచి 30 సంవత్సరాల వరకు సుదీర్ఘ కాలవ్యవధిలో రీపేమెంట్ చేసుకునే వెసులుబాటు లభిస్తుంది.

మరోవైపు ఆస్తిపై లోన్ అనేది ఇప్పటికే మీ పేరిట ఉన్న నివాస లేదా వాణిజ్య స్థలాన్ని బ్యాంకు వద్ద తాకట్టు పెట్టి నగదు పొందే పద్ధతి. ఇందులో వచ్చే నిధులను ఇంటి నిర్మాణానికే కాకుండా వ్యాపార విస్తరణ, ఉన్నత చదువులు, వివాహ ఖర్చులు లేదా అత్యవసర వైద్య ఖర్చుల వంటి ఏ అవసరానికైనా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపయోగించుకోవచ్చు. అయితే ఈ లోన్‌లో మీ ఆస్తి మార్కెట్ విలువను బట్టి మాత్రమే డబ్బులు వస్తాయి. ఉదాహరణకు మీ ఆస్తి విలువ రూ.1 కోటి ఉంటే బ్యాంకు రూల్స్ ప్రకారం రూ. 50 లక్షల నుండి రూ. 70 లక్షల వరకే లోన్ లభిస్తుంది తప్ప పూర్తి కోటి రూపాయలు ఇవ్వరు. ఈ రెండింటిలో ఏది మీకు సరైనదో తేల్చుకోవడానికి మీ అవసరమే గీటురాయి. మీరు కొత్తగా ఇంటిని తీసుకోవడం లేదా సొంత స్థలంలో కట్టుకోవాలనుకుంటే తక్కువ వడ్డీకే లభించే హోమ్ లోన్ బెస్ట్ ఆప్షన్. అలా కాకుండా ఇప్పటికే మీ వద్ద ఉన్న ఫ్లాట్ లేదా ఖాళీ స్థలాన్ని ఉపయోగించి కొత్త వ్యాపారం ప్రారంభించాలన్నా, లేదా పెద్ద మొత్తంలో డబ్బు అవసరమైనా దాన్నిపై లోన్ తీసుకోవడం సరైన అవుతుంది.

# హెచ్‌సీఏ మహిళల అండర్-19 టీ20 టోర్నీకి రంగం సిద్ధం



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్మహిళల అండర్- విభాగంలో నిర్వహించనున్న టీ20 సూపర్ లీగ్టోర్నీకి సంబంధించి మొత్తం ఎనిమిది జట్లను మంగళవారం అధికారికంగా వెల్లడించింది. క్రికెట్‌లో అత్యంత పోట్టి ఫార్మాట్‌లో వర్ధమాన మహిళా క్రికెటర్ల సత్తా చాటేందుకు ఈ లీగ్ వేదిక కానుంది. యువ క్రీడాకారిణులకు నాణ్యమైన మ్యాచ్ అనుభవం కల్పించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించే లక్ష్యంతో ఈ జట్లను ఎంపిక చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన అమ్మాయిలకు ఈ జట్లలో చోటు దక్కింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి అవకాశాలు దక్కే వీలుంది.జట్ల వివరాల్లోకి వెళితే, టీమ్ ఏం జట్టుకు కమ్మిలి నిధి) కెప్టెన్, వికెట్ కీపర్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో సి.దీక్షిత, జాజ్మిన్ గిల్, బి.కీర్తన, అక్షర గుండు, కె.అర్పిత, దృవిజ్ఞ, అల్లం సృష్టి, సిమ్రాన్ యాదవ్, శ్రీజ, మిద్దెల లికిల (నల్గొండ), ముదావత్ సింధుజ ఎంపికయ్యారు.టీమ్ బిం బృందానికి జి.కావ్య శ్రీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టగా, నందిగామ అక్షయ, ఆదిమూలం హాసిని, బి.గీతిక ప్రియదర్శిని, వేముల జెనిక్ష, ఆయిషా షేక్, తూము అనన్య, రుక్సార్, ప్రవళిక, తలారి సంసిత, పన్యాల సహస్ర, ప్రణవి సభ్యులుగా ఉన్నారు.టీమ్ సిం జట్టుకు కట్టా తేజస్విని సారథ్యం వహిస్తుండగా, ప్రతీక కంచర్ల, ఎడ్ల దర్శిని, లింగంపల్లి లక్ష్మి సహస్ర, జి.హేష్మిత శ్రీ, సుప్రీత, బుక్య శారద, నక్కా నిధి కృష్ణ, మేఘన గౌడ్, పట్టిక షాన్వి, సామల చిద్విలాసిని, అంకెనగారి సుచరిత స్థానం సంపాదించారు.టీమ్ డిం జట్టుకు ఎం.శ్రీ గ్రంధ నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో ఆర్.లలిత, సజ్జా నాగ శ్రీ చరిత, ఎన్.నీతా శాశ్వత, ప్రతీక, టి.జాహ్నవి, పి.తనుషిక, కె.సహస్ర, ఝాన్సీ, లకవత్ చైతన్య, కన్నం శ్రేయ, సోనాలి ఆడనున్నారు.టీమ్ ఈం జట్టు పగ్గాలను ఎం.చార్వి లక్ష్మి శ్రీ అందుకోగా, వై.ఈశ్వరి, ఎం.అక్షిత గౌడ్, సాయి తనుశ్రీ, స్వాగతిక పాండ, సి.నాగ రూపిణి, పోలమ శ్రీవాస్తవ, పెవల్ తనీష, ముత్యాల అనిక, వానరాసి ప్రసన్న, సి.జయ కాత్యాయని, బుచ్చి హాసిని ఉన్నారు.మిగిలిన జట్లలో టీమ్ ఎఫ్ం జట్టుకు ఎన్.బబిత ప్టెన్‌గా ఉండనున్నారు. సి.నాగసాయి అక్షిత, బొక్క దీప్షిక, డి.అనన్య, టి.హర్షిణి, వూర్క రిషిమ, డి.నిష్ట, ధరావత్ రిషిక, ఇ.గౌతమి, పూర్వ లాహోటి, నవురు సంజన, ఎ.జుచితా రెడ్డి జట్టులో చోటు దక్కించుకున్నారు.టీమ్ జిం బృందాన్ని ప్రతీక్ష వెంకటేషనడిపించనుండగా, శరగూడం మిత్ర, పి.బంధన, హీరల్ జోషి, ధరావత్ శ్రావణి, యమున, అక్కి ఆశ్రిత, ఆస్థా శర్మ, సముద్రాల ఇనాయ, శ్రీ సహస్ర రాజ్, డి.ప్రణవి, ఉదయ చంద్రిక బరిలోకి దిగుతారు.ఇక టీమ్ హెచ్ం జట్టుకు పి.అక్షయ రెడ్డి ( సారథిగా వ్యవహరించనున్నారు. ప్రాచీ యాదవ్, వి.నికేషిణి, ఎల్.శ్రుతిక, కె.అనేరా శాంత్, స్రవంతి, నిత్యశ్రీ, నెల్లుట్ల అక్షయ, కొడిగంటి మనీషా, డివిఎన్‌ఎం శ్రీ రెణ్య, పప్పు కీర్తన, హారిణి ఈ జట్టుకు ఎంపికయ్యారు. ఈ యువ ప్లేయర్లు తమ ప్రతిభతో లీగ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు.

# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ డేట్స్ వచ్చేశాయ్.. డిస్కౌంట్లు చూస్తే నోరెళ్లాబెట్టాల్సిందే..




ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ డేట్స్ వచ్చేశాయి. ఈ మెగా సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కానున్నట్లు ఫ్లిప్‌కార్ట్ అధికారికంగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక మైక్రోసైట్‌ను లైవ్ చేస్తూ, బ్యాంక్ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్ల వివరాలను వెల్లడించింది. సాధారణ యూజర్ల కంటే ఒక రోజు ముందుగానే ప్లస్ మెంబర్స్‌కు ఈ సేల్ అందుబాటులోకి రానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ , ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యులు, ఫ్లిప్‌కార్ట్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఈ 24 గంటల ఎర్లీ యాక్సెస్ లభిస్తుంది. ప్రధాన సేల్ ప్రారంభం కాకముందే పరిమిత స్టాక్ ఉండే హాట్ డీల్స్‌ను దక్కించుకునే అవకాశం వీరికి దక్కుతుంది.బ్యాంక్ ఆఫర్లు -- క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు మైక్రోసైట్‌లో పొందుపరిచిన సమాచారం ప్రకారం కస్టమర్లకు భారీ ఆర్థిక రాయితీలు లభించనున్నాయి.తక్షణ డిస్కౌంట్: యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులను ఉపయోగించి చేసే కొనుగోళ్లపై గరిష్ఠంగా 10శాతం తక్షణ తగ్గింపు లభిస్తుందిఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్: ఈ కార్డు వినియోగదారులు అదనంగా 10 శాతం వరకు పొదుపు చేయవచ్చు.సూపర్ మనీ : మొదటి లావాదేవీపై 10శాతం క్యాష్‌బ్యాక్ అందించనున్నారు.యూపీఐ, ఇతర ప్రముఖ పేమెంట్ గేట్‌వేల ద్వారా చెల్లింపులు జరిపే వారికి సైతం ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు ఉంటాయని సంస్థ తెలిపింది.ఏయే భాగాల్లో భారీ తగ్గింపులు?నిర్దిష్ట ఉత్పత్తుల వారీగా ఇంకా ధరలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లైయన్స్‌పై భారీ తగ్గింపులు ఉండనున్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పీసీలు, ట్రూ వైర్‌లెస్ స్టీరియో ఆడియో డివైజ్‌లతో పాటు స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్ హోమ్ అప్లయన్సెస్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్స్ ఉండనున్నాయి.ఐఫోన్, శాంసంగ్ డీల్‌కొత్త మొబైల్ కొనాలనుకునే వారికి బిగ్ బిలియన్ డేస్ సేల్ అత్యుత్తమ వేదిక కానుంది.ఆపిల్ ఐఫోన్లు: ఇటీవల ఆపిల్ కొత్త ఐఫోన్ 18 ప్రో సిరీస్‌ను ఆవిష్కరించిన నేపథ్యంలో మునుపటి మోడళ్లయిన ఐఫోన్ 16, ఐఫోన్ 17 సిరీస్‌లపై అదిరిపోయే ప్రైస్ కట్స్ వచ్చే అవకాశం ఉంది.శాంసంగ్ గెలాక్సీ: శాంసంగ్ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్26 సిరీస్‌పై కూడా ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ధరల తగ్గింపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అంతర్జాతీయంగా మెమరీ చిప్‌ల కొరత నెలకొన్నందున కొన్ని ఫోన్ల లభ్యత, తుది ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది.సేల్ ప్రారంభ సమయం దగ్గరపడే కొద్దీ నిర్దిష్ట ప్రోడక్ట్ డీల్స్‌ను ఫ్లిప్‌కార్ట్ ఒక్కొక్కటిగా రివీల్ చేయనుంది. పండుగ సీజన్ షాపింగ్ కోసం వినియోగదారులు ఇప్పటి నుంచే తమ విష్‌లిస్ట్‌లను సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# విండీస్‌తో తొలి వన్డే.. బ్రేక్ కానున్న 3 భారీ రికార్డులు..




భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మక వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ ద్వారా భారత్‌లో హోమ్ సీజన్ కూడా మొదలుకానుంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ సీనియర్ ఆల్ రౌండర్ జెసన్ హోల్డర్ ప్రముఖ మీడియాతో మాట్లాడుతూ భారత జట్టుపై, ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, యువ కెప్టెన్ శుభమన్ గిల్ గురించి తన మనసులోని మాటలను పంచుకున్నారు. ప్రపంచ క్రికెట్‌లో ఈ దిగ్గజాల పాత్ర ఎంత కీలకమో ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు.

శుభమన్ గిల్ కెప్టెన్సీపై హోల్డర్ ప్రశంసలు

ఐపీఎల్‌లో శుభమన్ గిల్ కెప్టెన్సీలో ఆడిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ జెసన్ హోల్డర్ తన నాయకత్వ లక్షణాలను కొనియాడారు. గిల్ చాలా ప్రశాంతంగా ఉంటాడని, ఎక్కడా ఆందోళన చెందకుండా స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తాడని తెలిపారు. మైదానంలో బౌలర్లకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ, వారిని నమ్ముకుని ఫీల్డ్ సెట్ చేసుకునే అవకాశమిస్తాడని హోల్డర్ వెల్లడించారు. గిల్ ఇంకా యువ కెప్టెన్ అయినప్పటికీ, మ్యాచ్‌లు ఆడుతూ ఎంతో వేగంగా నేర్చుకుంటున్నాడని, భవిష్యత్తులో అతను మరింత గొప్ప నాయకుడిగా ఎదుగుతాడని ప్రశంసించారు.

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపై ఏమన్నారంటే

భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల గురించి మాట్లాడుతూ జెసన్ హోల్డర్ ఆసక్తికరమైన కామెంట్లు చేశారు. విరాట్ కోహ్లీ బహుశా వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాట్స్‌మెన్ అని, అతన్ని మైదానంలో చూడటమే ఒక అద్భుతమని కొనియాడారు. అలాగే రోహిత్ శర్మకు కూడా వన్డేల్లో అద్భుతమైన రికార్డు ఉందని, ముఖ్యంగా వెస్టిండీస్ జట్టుపై అతను ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాడని గుర్తుచేశారు. ఈ ఇద్దరు లెజెండ్స్‌తో తలపడటం ఏ బౌలర్‌కైనా సవాల్‌తో కూడుకున్న విషయమేనని, అలాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో పోటీ పడటాన్ని తాను ఎప్పుడూ ఆస్వాదిస్తానని హోల్డర్ చెప్పారు.

గుర్నూర్ బ్రార్ పై ప్రశంసలు

ఇదే ఇంటర్వ్యూలో గుజరాత్ టైటాన్స్ జట్టులో తాను దగ్గరగా చూసిన యువ పేసర్ గుర్నూర్ బ్రార్ ప్రతిభను హోల్డర్ ఎంతగానో మెచ్చుకున్నారు. బ్రార్ వద్ద అద్భుతమైన వేగంతో పాటు మంచి బౌన్సీ డెలివరీలు ఇచ్చే ఎత్తు ఉందని, అతనికి భవిష్యత్తులో గొప్ప కెరీర్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక రాబోయే వన్డే సిరీస్ ఇటు వెస్టిండీస్ జట్టుకు, అటు టీమిండియాకు ఎంతో కీలకమని, ఇరు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీ పోరు సాగుతుందని ఆయన అంచనా వేశారు.

# పడిపోతున్న బంగారం, వెండి ధరలు.. రెండు రోజుల్లో ఎంత తగ్గిందంటే..



బంగారం కొనేందుకు సిద్ధమవుతున్న వారికి శుభవార్త. ఇటీవల గోల్డ్ రేటు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో శని, శుక్రవారాల్లోనూ ధర భారీగా పెరిగింది. అయితే, ఇవాళ మాత్రం గోల్డ్ రేటు కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే గత రెండు రోజుల్లో సుమారు వెయ్యి రూపాయల వరకు దిగి వచ్చింది.ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. అయితే, బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీపావళి నాటికి బంగారం గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి, 10 గ్రాములకు రూ.1.80 లక్షలను దాటవచ్చని కూడా వారు పేర్కొంటున్నారు.తాజాగా మంగళవారం (సెప్టెంబర్ 22) దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రధాన నగరాల్లో ధరల వివరాలు.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,570 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,690 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,720 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,840 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,690 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,690 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,570 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,41,690 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. ప్రస్తుతం కిలో గ్రాము వెండి ధర రూ.2,49,900 వద్ద ట్రేడవుతోంది.

## కెరీర్ పీక్‌లో ఉండగానే ప్రమాదం.. ఎనిమిది నెలలపాటు మంచానికే పరిమితం




తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని కథానాయికల్లో స్నేహ ఒకరు. సహజమైన అందం, చక్కటి అభినయం, కుటుంబ కథా చిత్రాల్లో ఒదిగిపోయే నటనతో ఆమె తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా గ్లామర్‌కు మాత్రమే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో మంచి పేరు సంపాదించారు. స్నేహ అసలు పేరు సుహాసిని. తమిళ సినిమాలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. తెలుగులోనూ వరుస అవకాశాలు అందుకున్నారు.గోపీచంద్ హీరోగా తెరకెక్కిన తొలివలపు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన స్నేహ.. ఆ తర్వాత 'ప్రియమైన నీకు' సినిమాతో మరింత దగ్గరయ్యారు. ఆ సినిమా విజయం ఆమె కెరీర్‌కు మంచి ఊపునిచ్చింది. ఆ తర్వాత వెనుదిరిగి చూడకుండా వరుస సినిమాల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. హనుమాన్ జంక్షన్, వెంకీ, సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు, మహారథి, మధుమాసం, ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.గోపీచంద్ హీరోగా తెరకెక్కిన తొలివలపు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన స్నేహ.. ఆ తర్వాత 'ప్రియమైన నీకు' సినిమాతో మరింత దగ్గరయ్యారు. ఆ సినిమా విజయం ఆమె కెరీర్‌కు మంచి ఊపునిచ్చింది. ఆ తర్వాత వెనుదిరిగి చూడకుండా వరుస సినిమాల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. హనుమాన్ జంక్షన్, వెంకీ, సంక్రాంతి, రాధాగోపాళం, శ్రీరామదాసు, మహారథి, మధుమాసం, ఏవండోయ్ శ్రీవారు, పాండురంగడు వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకుల్లో స్నేహకు ప్రత్యేకమైన క్రేజ్ ఏర్పడింది. అయితే స్నేహ కెరీర్‌లో జరిగిన ఓ సంఘటన ఆమెను కుంగదీసిందట. కెరీర్ మంచి స్థాయిలో

## ప్యారడైజ్ సినిమా చూసిన కేటీఆర్.. కేసీఆర్ పాత్ర గురించి ఏమన్నారంటే



హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది పారడైజ్' సినిమాను పార్టీ సభ్యులతో కలిసి వీక్షించారు కేటీఆర్ . చాలా ఏళ్ల తర్వాత థియేటర్‌లో సినిమా చూశానని ఎక్స్‌లో వెల్లడించారు. సినిమా చాలా బాగుందని, దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని, నాని నటన ఆకట్టుకుందని కేటీఆర్ ప్రశంసించారు. ఎమ్మెల్యే శంకరన్న పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆ పాత్ర స్ఫూర్తి ఏమిటో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. కేటీఆర్ రాకతో థియేటర్ వద్ద అభిమానులు, ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. చాలా ఏళ్ల తర్వాత థియేటర్‌లో సినిమా చూసేందుకు వచ్చినట్లు ఎక్స్ ( ట్విట్టర్) ద్వారా వెల్లడించిన కేటీఆర్.నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన "ది పారడైజ్" చిత్రాన్ని చూశారు కేటీఆర్. తనకు ఇష్టమైన నటుడు నాని సినిమాను చూసేందుకు శనివారం రాత్రి థియేటర్‌కు వెళ్లారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. సినిమాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హావభావాలు, స్టైలింగ్‌ను పోలి ఉండే "శంకరన్న" (ప్రియదర్శి) పాత్రపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేటీఆర్ రాకతో థియేటర్ ఆవరణకు భారీగా ప్రేక్షకులు, అభిమానులు చేరుకున్నారు. .సినిమా చూసిన తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ.. ది పారడైజ్ సినిమా చాలా బాగుంది. సామాజిక అంశాన్ని బలంగా తెరపై ఆవిష్కరించారు. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. కథ, పాత్రలు, సన్నివేశాలను ప్రభావవంతంగా చూపించారు. నాని అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. పాత్రకు పూర్తిగా న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. అలాగే మీరూ శంకరన్న పాత్ర ప్రత్యేక ఆకర్షణ, ఆ పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. సినిమాలోని సామాజిక అంశాలు, పాత్రల సంఘర్షణ ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయని అన్నారు కేటీఆర్. అభినందించారు.

## ఆ కండిషన్‌తోనే బిగ్ బాస్ కు వెళ్లా.. ఒక్క రూపాయి కూడా రాలేదు.



బాలీవుడ్‌లో తన డాన్స్, గ్లామర్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నోరా ఫతేహి.. ప్రస్తుతం భారతీయ సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. కెనడాకు చెందిన ఈ ముద్దుగుమ్మ డాన్స్ పెర్ఫార్మెన్స్‌తో పాటు మ్యూజిక్ ఆల్బమ్స్, సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకున్నారు. అయితే నేడు స్టార్‌గా కొనసాగుతున్న నోరా ప్రయాణం అంత సులభంగా సాగలేదు. కెరీర్ ప్రారంభంలో ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కోసం ఎదురుచూపులు, పారితోషికం చెల్లింపుల విషయంలో ఎదురైన సమస్యలను ఆమె స్వయంగా వెల్లడించారు.

ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నోరా ఫతేహి తన కెరీర్ ప్రారంభ దశకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు, పాటల్లో పనిచేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం పూర్తిగా అందలేదని ఆమె తెలిపారు. తాను పనిచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన చెల్లింపులు ఏజెన్సీలకు చేశామని కొందరు నిర్మాతలు చెప్పేవారని, అయితే చివరకు తన చేతికి మాత్రం డబ్బులు వచ్చేవి కావని నోరా పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్' నుంచి అవకాశం వచ్చిందని చెప్పారు.తొలినాళ్లలో రియాలిటీ షోలపై తనకు పెద్దగా ఆసక్తి ఉండేది కాదని నోరా వెల్లడించారు. అందుకే బిగ్ బాస్ నిర్వాహకులు సంప్రదించినప్పుడు మొదట తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పారు. అయితే షో ద్వారా లభించే పారితోషికం గురించి తెలుసుకున్న తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు నోరా తెలిపారు. అదే సమయంలో బిగ్ బాస్ వంటి భారీ



## బిగ్‌బాస్ 10 మూడో వారం ఎలిమినేషన్‌ఊహించని కంటెస్టెంట్ బయటకు నిరాశలో ఫ్యాన్స్

బిగ్ బాస్ తెలుగు సీజన్ 10 ఆసక్తికరంగా, రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే ఈ సీజన్ లో విజయవంతంగా రెండు వారాలు పూర్తయ్యాయి. ఇప్పుడు మూడో వారం కూడా ఎండింగ్ కు వచ్చేసింది. దీంతో ఎప్పటిలాగే ఎలిమినేషన్ ఎవరన్నది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే వీకెండ్ ఎపిసోడ్స్ లో భాగంగా నాగార్జున ఎంట్రీ ఇచ్చి కంటెస్టెంట్లతో మాట్లాడుతున్నారు. తప్పులు చేసిన వారితో తనదైన శైలిలో ఆడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మూడో వారం ఎవరు బిగ్ బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు చాలా మంది ఓటింగ్ లో అట్టడుగున ఉన్న యాంకర్ వర్షిణీ హౌస్ నుంచి బయటకు వస్తుందనుకుంటున్నారు. అయితే ఇక్కడే ఓ ట్విస్ట్ ఇచ్చాడు బిగ్ బాస్. ఎవరూ ఊహించని విధంగా ఓ టాప్ మేల్ కంటెస్టెంట్ బిగ్ బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానున్నాడని సమాచారం. మూడో వారం ఎలిమినేషన్స్ కు సంబంధించి బిగ్ బాస్ 10 నామినేషన్స్ లో త్రిగుణ్, సుధీర్ రెడ్డి, అమన్, చరణ్, వంశీ, షాలిని, వర్షిణి, సింగర్ ఝాన్సీ ఉన్నారు. ప్రస్తుతమున్న ఓటింగ్ ట్రెండస్ ప్రకారం త్రిగుణ్ టాప్‌లో కొనసాగుతున్నాడు. ఎవరూ ఊహించని విధంగా గత రెండు వారాలు బాటమ్ లో ఉన్న సుధీర్ రెడ్డి ఇప్పుడు ఏకంగా టాప్ 2కి దూసుకొచ్చాడు. ఇక చరణ్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక టాప్-4 ప్లేస్ లో అమన్ ఉండగా, వంశీ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆరో ప్లేస్ లో వర్షిణీ ఉండగా, ఏడో ప్లేసులో షాలినీ, ఎనిమిదో స్థానంలో సింగర్ ఝాన్సీ ఉన్నారు. అయితే సింగర్ ఝాన్సీకి సోషల్ మీడియాలోనూ ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. పైగా ఆమెకు రైతు బిడ్డ ట్యాగ్ కూడా ఉంది. దీంతో ఆమె ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ లేదు. ఇక షాలినీ కూడా గేమ్ బాగా ఆడుతోంది. సామాజిక మాధ్యమాల్లోనూ ఆమెకు మంచి సపోర్ట్ ఉంటోంది. ఇక మిగిలింది యాంకర్ వర్షిణీ, టెంపర్

## నాని 'ది ప్యారడైజ్' సక్సెస్ మీట్.. మరోసారి గొప్ప మనసు చాటుకున్న మోహన్ బాబు




ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో 'ది ప్యారడైజ్' సినిమా ఫీవర్ నడుస్తోంది. ఎక్కడ చూసినా ఈ సినిమా పేరే వినిపిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో అయితే ఈ మూవీ పేరు తెగ మార్మోగుతుంది. స్వయంగా మాజీ మంత్రి, బీఆర్ ఎస్ అగ్రనేత కేటీఆర్ సైతం ది ప్యారడైజ్ సినిమాను చూసేందుకు థియేటర్ కు వెళుతున్నాననడం ఆసక్తికరంగా మారింది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ పీరియాడికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో జడల్ అనే పాత్రలో నాని అదరగొట్టాడు. హీరోయిన్ గా కయాదు లోహర్ అందంగా కనిపించింది. ఇక శికంజా మాలిక్ అనే క్రూరమైన విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు అదరగొట్టారు. కొన్ని సీన్లలో అయితే మోహన్ బాబు నట విశ్వరూపం చూపించారని క్రిటిక్స్ చెబుతున్నారు. ఇక సినిమాకు మొదటి రోజే మిక్స్ డ్ టాక్ వచ్చినా కలెక్షన్లు మాత్రం ఓ రేంజ్ లో వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు రెండు రోజుల్లో కలిపి రూ. 114 కోట్ల వసూళ్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది .ఈ నేపథ్యంలో ది ప్యారడైజ్ చిత్ర బృందం శనివారం (సెప్టెంబర్ 26) సక్సెస్ మీట్ నిర్వహించింది. నాని, శ్రీకాంత్ ఓదెల, మోహన్ బాబుతో సహా చిత్ర బృందమంతా ఈ కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా మాట్లాడిన మోహన్ బాబు చాలా ఎమోషనల్ అయ్యారు.ఈ సందర్భంగా తనకు తమ్ముడిలాంటి గద్దర్‌ను గుర్తుచేసుకున్నారు మోహన్ బాబు. గద్దర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'నాకు తమ్ముడి లాంటి వారు గద్దర్. ఆయన పిల్లలు మా స్కూల్‌లోనే చదువుకున్నారు. రచయితలు అంటే నాకు చాలా ఇష్టం' అని ఎమోషనల్ అయ్యారాయన. ఈ సందర్భంగా ఓ రచయిత మృతి చెందిన విషయం తనకు తెలిసిందని గుర్తుచేసుకున్న మోహన్‌బాబు.. ఆయన కుమారుడిని వేదికపైకి పిలిపించి మాట్లాడారు. అతడు ప్రస్తుతం ఏం

## నాని 'ది ప్యారడైజ్' సినిమాను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా



నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ది ప్యారడైజ్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. మొదటి షోకే మిక్స్ డ్ టాక్ వచ్చినప్పటికీ ఈ సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా రెండు రోజులకు కలిపి ఏకంగా 114 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్లు చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ లో నాని జడల్ అనే పాత్రలో అద్భుతంగా నటించాడు. అలాగే హీరోయిన్ గా కయాదు లోహర్ సుబ్బు అనే పాత్రలో క్యూట్ గా కనిపించింది. వీరితో పాటు మోహన్ బాబు, రాఘవ్ జుయెల్, సంపూర్ణేష్ బాబు, సోనాల్ కులకర్ణి తదితరులు ఈ మూవీలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇదిలా ఉంటే రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోన్న ది ప్యారడైజ్ సినిమా గురించి ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటంటే.. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం ముందుగా కయాదు లోహర్ ను ఎంపిక చేయలేదట. వేరొ స్టార్ హీరోయిన్ ఈ సినిమాని రిజెక్ట్ చేయడంతో తిరిగి చిత్ర నిర్మాతలు కయాదును ఎంపిక చేశారని తెలుస్తోంది. మరి మొదటగా సుబ్బు పాత్ర కోసం దర్శక నిర్మాతలు అనుకున్న స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా?దేవర సినిమా తో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ జాన్వీ కపూర్. ఈ సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఆమె రామ్ చరణ్ పెద్ది సినిమా చేసింది. అయితే పెద్దితో పాటు ది

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569